11th YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 57 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు సోమవారం 3 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 57 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE MON 3 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టు





- ఇబ్రహీంపట్నంలోని నివాసంలో అదుపులోకి తీసుకున్న సిట్
- భారీ పోలీసు బందోబస్తు మధ్య నాటకీయ పరిణామాలు
- రాజకీయ కక్షతోనే తనను ఇరికించారన్న జోగి రమేశ్
- ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన జోగి అరెస్టు

నకిలీ మద్యం కేసులో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్‌ను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు అరెస్టు చేశారు. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఆయన నివాసంలో ఈరోజు ఉదయం నాటకీయ పరిణామాల మధ్య ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టు ఏపీ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. ఈ రోజు ఉదయం భారీ పోలీసు బలగాలతో సిట్ అధికారులు జోగి రమేశ్ ఇంటికి చేరుకున్నారు. తొలుత ఆయన అనుచరుడైన రాము ను విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం, హైడ్రామా నడుమ జోగి రమేశ్‌ను అరెస్టు చేశారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటి వద్దకు చేరుకున్నారు. వారికి అభివాదం చేస్తూనే జోగి రమేశ్ పోలీసు వాహనంలోకి ఎక్కారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అద్దేపల్లి జనార్ధనరావు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే జోగి రమేశ్‌ను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. జోగి రమేశ్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం తయారు చేసినట్లు జనార్ధన రావు విచారణలో వెల్లడించినట్లు సమాచారం.

వివరాలు 2లో..

## ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు



- నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్ట్
- చంద్రబాబుపై ధ్వజమెత్తిన జగన్
- ప్రజల దృష్టి మళ్లించేందుకే కుట్రలకు పాల్పడుతున్నారంటూ విమర్శలు
- సిట్ విచారణ ఒక బూటకం అని ఆరోపణ

వివరాలు 2లో..

## 4న కృష్ణా జిల్లాలో వైయస్ జగన్ పర్యటన



విజయవాడ: వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 4వ తేదీన కృష్ణా జిల్లాలో పర్యటించనున్నారు. పెడన నియోజకవర్గం గూడురులో వైయస్ జగన్ పర్యటిస్తారు మోంథా తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను వైయస్ జగన్ పరిశీలించనున్నారు. మోంథా తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించనున్నారు. వైఎస్ జగన్ కృష్ణా జిల్లా పర్యటనకు సంబంధించిన పర్యటన వివరాలను వైయస్ఆర్‌సీపీ నేతలు తలశిల రఘురాం, పేర్ని నానిలు వెల్లడించారు.

## జోగి పాపం పండింది

- మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టుపై మంత్రి అనగాని రియాక్షన్
- నకిలీ మద్యం తయారు చేయించాడంటూ తీవ్ర ఆరోపణలు
- సూత్రధారి జోగి.. పాత్రధారి అద్దేపల్లి ముఠా అన్న మంత్రి

వివరాలు 2లో..



## కుటుంబ సమేతంగా వరల్డ్ కప్ ఫైనల్ కు హాజరైన మంత్రి నారా లోకేశ్...



- నవీ ముంబైలో మహిళల వరల్డ్ కప్ ఫైనల్
- భారత్, దక్షిణాఫ్రికా అమీతుమీ
- భార్య బ్రహ్మణి, కుమారుడు దేవాన్ష్ తో కలిసి లోకేశ్ మ్యాచ్ వీక్షణ
- క్రికెట్ దిగ్గజం సచిన్ ను కలిసిన లోకేశ్

ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ కుటుంబ సమేతంగా ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ కు హాజరయ్యారు. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న తుదిపోరును ఆయన తన భార్య బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్ తో కలిసి ప్రత్యక్షంగా వీక్షించేందుకు వచ్చారు.

వివరాలు 2లో..

## వైసీపీ డ్రగ్ దొంగలు మరోసారి దొరికారు



- విశాఖలో వెలుగు చూసిన ఎల్ఎస్‌డీ డ్రగ్స్ రాకెట్
- దురంతో ఎక్స్‌ప్రెస్‌లో 36 ఎల్ఎస్‌డీ స్ట్రిప్స్‌తో పట్టుబడ్డ యువకుడు
- వైసీపీ విద్యార్థి విభాగం నేత కొండారెడ్డి కోసం డ్రగ్స్ సరఫరా
- కొండారెడ్డిని అదుపులోకి తీసుకున్న ఈగల్ టీం, టాస్క్ ఫోర్స్
- యువతను డ్రగ్స్‌కు బానిసలుగా చేస్తున్నారంటూ వైసీపీపై మంత్రి అచ్చెన్న ఫైర్
- వైసీపీ సమాజానికి ప్రమాదకరమన్న మంత్రి అచ్చెన్నాయుడు

వివరాలు 2లో..

## ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం... సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం గ్రాండ్ సక్సెస్



- శ్రీహరికోట నుంచి విజయవంతంగా దూసుకెళ్లిన LVM3-M5 రాకెట్
- భారత నావికాదళానికి చెందిన CMS-03 ఉపగ్రహ ప్రయోగం సక్సెస్
- దేశంలోనే అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌గా గుర్తింపు
- సుమారు 4,400 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం
- నేవీ కమ్యూనికేషన్, సముద్ర నిఘా సామర్థ్యాలు మరింత బలోపేతం
- నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో ప్రవేశపెట్టిన ఇస్రో

వివరాలు 2లో..

## చెరువులో దిగి చేపల వల లాగిన రాహుల్ గాంధీ...

- బీహార్‌లోని బెగుసరాయ్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ
- మత్స్యకారులతో సమావేశమై వారి సమస్యల గురించి ఆరా
- స్వయంగా నీటిలోకి దిగి మత్స్యకారులతో కలిసి వల లాగిన వైనం
- మత్స్యకారుల కఠోర శ్రమ, అభిరుచి స్ఫూర్తిదాయకమన్న రాహుల్
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్యకారులు కీలక భాగమని వెల్లడి
- వారి హక్కుల కోసం ప్రతి అడుగులోనూ అండగా ఉంటానని హామీ

వివరాలు 2లో..



## మాజీ మంత్రి జోగి రమేష్ అక్రమ అరెస్టు దారుణం

నెల్లూరు లోని మేకపాటి గౌతమ్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో దివంగత మాజీ మంత్రి గౌతమ్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళు లర్పించిన వైయస్ఆర్‌సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి పి అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, వైయస్ఆర్‌సీపీ నేతలు. అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్.నెల్లూరు: మాజీ మంత్రి జోగి రమేష్ ను అరెస్టు

వివరాలు 2లో..



## లండన్ చేరుకున్న సీఎం చంద్రబాబు దంపతులు... తెలుగు కుటుంబాల ఆత్మీయ స్వాగతం...



- వ్యక్తిగత పర్యటన కోసం లండన్ వెళ్లిన సీఎం చంద్రబాబు దంపతులు
- లండన్‌లో తెలుగు కుటుంబాల నుంచి ఘన స్వాగతం
- నారా భువనేశ్వరికి ఒకే వేదికపై రెండు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు
- సామాజిక సేవకుగాను 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్' అవార్డు
- హెరిటేజ్ ఫుడ్స్‌కు 'గోల్డెన్ పీకాక్' పురస్కారం
- రేపు ఐఓడీ సంస్థ నుంచి అవార్డులు అందుకోనున్న భువనేశ్వరి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి లండన్ చేరుకున్నారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్ వెళ్లిన చంద్రబాబు దంపతులకు విమానాశ్రయంలో తెలుగు కుటుంబాలు ఆత్మీయ స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా చంద్రబాబు అక్కడి తెలుగువారితో ఆప్యాయంగా

వివరాలు 2లో..

## కరూర్ ఘటనకు విజయే బాధ్యుడు.. ఉదయనిధి స్టాలిన్ సంచలన ఆరోపణలు!

- తమిళనాడులో తీవ్రమవుతున్న రాజకీయ వివాదం
- కరూర్ తొక్కిసలాట ఘటనపై నటుడు విజయ్‌పై ఉదయనిధి ఫైర్
- 41 మంది మృతికి విజయే ప్రధాన బాధ్యుడంటూ పరోక్ష ఆరోపణలు
- ఈ ఘటనపై ఇప్పటికే కొనసాగుతున్న సీబీఐ విచారణ
- విజయ్‌ను నియంత్రించేందుకే బీజేపీ కుట్ర అని డీఎంకే విమర్శ
- డీఎంకే, టీవీకే మధ్య పెరుగుతున్న రాజకీయ ఉద్రిక్తతలు

పెన్ పవర్ డెస్క్:తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. కరూర్‌లో 41 మంది మరణానికి కారణమైన తొక్కిసలాట ఘటనపై ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే)



వివరాలు 2లో..

## డీఎంకే అఖిలపక్ష సమావేశానికి విజయ్ డుమ్మా... రాజకీయ నాటకం అంటూ ఫైర్



- డీఎంకే అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విజయ్
- ఓటర్ల జాబితా సవరణ రాజ్యాంగ విరుద్ధమని ఆరోపణ
- బీహార్ తరహాలో మైనారిటీ ఓట్లను తొలగించే ప్రమాదం ఉందన్న విజయ్
- అవినీతి నుంచి దృష్టి మళ్లించేందుకే డీఎంకే నాటకమని విమర్శ
- కేరళలా అసెంబ్లీలో తీర్మానం ఎందుకు చేయలేదని ప్రశ్న
- ఓటర్ల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్త ప్రచారం చేపడతామని ప్రకటన

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# కవిత వెనుక రేవంత్ రెడ్డి ఉన్నాడా?

తెలంగాణ రాజకీయాల్లో కొత్త ప్రకంపనలు సృష్టిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి కేటీఆర్ వ్యక్తిగత వ్యవహారాలను ప్రస్తావిస్తూ ఆయనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

**కేటీఆర్ సోదరి కవితపై రేవంత్ సానుభూతి**

రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో కవిత కుటుంబ ఆస్తి వివాదాల కారణంగా ఆమె తన ఇంటి నుంచి వెలివేయబడ్డారని ఆరోపించారు. ఈ ఘటనతో కవిత కన్నీరు పెట్టుకున్నారని ఆయన పేర్కొన్నారు. "తన సొంత చెల్లిని కాపాడలేని వ్యక్తి, ప్రజల సమస్యల కోసం ఏం చేస్తాడు? కవిత వ్యక్తిగతంగా ఎదుర్కొంటున్న సమస్యలకు స్పందించు ముందు, కేటీఆర్ ప్రజల సమస్యలపై మాట్లాడటానికి న్యాయం ఉందా?" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

**బీఆర్ఎస్-బీజేపీ 'రహస్య ఒప్పందం'పై మరోసారి గుస్సా**

ఇదే సందర్భంలో రేవంత్ రెడ్డి మరోసారి బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఉన్న 'రహస్య ఒప్పందం'ను ప్రస్తావించారు. కవితకు ఆమెకు దక్కాల్సిన ఆస్తి వాటా ఇవ్వకుండా కుట్ర పన్నారని, ఈ రెండు పార్టీలు పరస్పర ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు.

**కవిత పరోక్ష విమర్శలు: కుటుంబ కలహాలు బహిరంగం?**

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బలం చేకూరుస్తూ ఇటీవల కవిత కూడా తన సోదరుడు కేటీఆర్‌పై పరోక్షంగా విమర్శలు చేసినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. "తన బావ ఫోన్‌ను ఎవరు ట్యాప్ చేస్తారు?" అని ఆమె చేసిన వ్యాఖ్యలు కుటుంబంలో నెలకొన్న అంతర్గత ఉద్రిక్తతలను బయటపెట్టాయని భావిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు కుటుంబంలో నెలకొన్న సమస్యలను.. విభేదాలను స్పష్టం చేస్తున్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

**కాంగ్రెస్‌కు మరో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి**

జూబ్లీహిల్స్ ప్రజలను ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తమ కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. తమ పాలనలో అభివృద్ధి , పారదర్శకతకు పెద్ద పీట వేస్తామని, ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తామని హామీ ఇచ్చారు.

ంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. కేటీఆర్-కవిత మధ్య ఉన్న సంబంధాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ శిబిరంలో తీవ్ర కలకలం రేపుతున్నాయి.

## కుటుంబ సమేతంగా వరల్డ్ కప్ ఫైనల్ కు హాజరైన మంత్రి నారా లోకేశ్...

- మొదటి పేజి తరువాయి

తొలిసారి ప్రపంచకప్ టైటిల్ ను ముద్దాడాలని తలపడుతున్న భారత మహిళల జట్టుకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా తన ఆనందాన్ని లోకేశ్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. "చరిత్రను ప్రత్యక్షంగా చూసేందుకు బ్రాహ్మణి, దేవాన్ష్ తో కలిసి నవీ ముంబైలో ఉన్నాను. భారత జట్టుకు మద్దతు తెలపడం, మహిళల క్రికెట్ ఎదుగుదలను వేడుక చేసుకోవడం గర్వంగా ఉంది. స్టేడియంలో వాతావరణం అద్భుతంగా ఉంది. ఇలాంటి క్షణాలను కుటుంబంతో పంచుకోవడం, తర్వాతి తరానికి స్ఫూర్తినివ్వడం గొప్ప అనుభూతి" అని ఆయన పేర్కొన్నారు. ఈ మ్యాచ్ సందర్భంగా లోకేశ్ కు ఓ మధురానుభూతి ఎదురైంది. క్రికెట్ దేవుడిగా పేరుపొందిన దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ ను ఆయన కలుసుకున్నారు. ఈ భేటీ తనకు ఒక 'ఫ్యాన్ బాయ్ మూమెంట్' అని లోకేశ్ అభివర్ణించారు. సచిన్ వినయం, ఆప్యాయత గురించి విన్నవన్నీ నిజమేనని, వాటిని స్వయంగా అనుభవించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తరతరాలకు స్ఫూర్తినిచ్చిన గొప్ప క్రీడాకారుడే కాకుండా, అంతకంటే గొప్ప మానవతావాది అని సచిన్ ను లోకేశ్ ప్రశంసించారు.

## నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టు

- మొదటి పేజి తరువాయి

ఈ వాంగ్మూలాన్ని కీలక ఆధారంగా తీసుకుని సిట్ అధికారులు తదుపరి చర్యలు చేపట్టారు. అయితే, ఈ ఆరోపణలను జోగి రమేశ్ మొదటి నుంచి ఖండిస్తున్నారు. ప్రభుత్వం తనపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన గతంలోనే స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగానే తనను ఈ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అరెస్టు కావడంతో ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## లండన్ చేరుకున్న సీఎం చంద్రబాబు దంపతులు... తెలుగు కుటుంబాల ఆత్మీయ స్వాగతం...

- మొదటి పేజి తరువాయి

మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి రెండు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారాలను అందుకోనున్నారు. లండన్‌కు చెందిన ప్రఖ్యాత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) సంస్థ ఈ అవార్డులను ప్రకటించింది. సామాజిక సేవా రంగంలో నారా భువనేశ్వరి అందిస్తున్న విశేష కృషికి గుర్తింపుగా 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్' అవార్డును ఆమెకు ప్రదానం చేయనున్నారు. అదేవిధంగా, కార్పొరేట్ పాలనలో అత్యుత్తమ ప్రమాణాలను పాటించినందుకు గాను హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకు 'గోల్డెన్ పీకాక్' అవార్డు లభించింది. హెరిటేజ్ ఫుడ్స్ అధినేతగా ఈ పురస్కారాన్ని కూడా నారా భువనేశ్వరి అందుకోనున్నారు. ఎల్లుండి జరగనున్న కార్యక్రమంలో ఆమె ఈ రెండు అవార్డులను స్వీకరిస్తారు.

# మాజీ మంత్రి జోగి రమేష్ అక్రమ అరెస్టు దారుణం

- మొదటి పేజి తరువాయి

చేయడం పై వైయస్ఆర్‌సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు లోని దివంగత మాజీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వానికి ఏదైనా ఘటన వల్ల నష్టం జరిగితే .. దాన్నుంచి వెంటనే డైవర్షన్ చేయడం అలవాటుగా మారిందని మండిపడ్డారు. కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన డైవర్షన్ లో భాగమే జోగి రమేష్ అక్రమ అరెస్టని తేల్చి చెప్పారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...ఒకవైపు తుపాన్ విపత్తు వల్ల రైతులు నష్టపోతే వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. మరోవైపు కాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట ఘటన నుంచి దృష్టి మరల్చేదానికి జోగి రమేష్ ను అరెస్టు చేశారు. కల్తీ మద్యం తయారీలో మీ పార్టీ తరపున పోటీ చేసిన వ్యక్తితో పాటు మీ పార్టీ నేతలే నిందితులుగా ఉన్నారు. వారెవరనీ ఇంతవరకు అరెస్టు చేయలేదు. కేవలం కక్ష సాధింపు చర్యలతోనే ఒక తప్పుడు స్టేట్ మెంట్ రాయించి, దాని ఆధారంగా అరెస్టు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇదే ప్రక్రియ నడుస్తోంది. ఇవాళ మా పార్టీ అధ్యక్షుడు వైయస్. జగన్ ప్రజల్లోకి వస్తుంటే... ఆయన్ను ఎన్నుకోకపోవడం వల్ల నష్టం జరిగిందనే భావన వారిలో కనిపిస్తుంది. చంద్రబాబు అబద్దపు హామీల వల్ల మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారు. వీటన్నింటి నుంచి ప్రజల దృష్టి మరల్చుడానికే అరెస్టులు చేస్తున్నారు.

కల్తీ లిక్కర్ కేసుపై సీబీఐతో విచారణ చేయించండి, నా ప్రమేయం ఉంటే అరెస్టు చేయండని జోగి రమేష్ సవాల్ చేశారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సీబీఐతో విచారణ చేయించాలి. అప్పుడే నిజాలు బయటపడతాయి. అవేవీ చేయకుండా.. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ తరహా అరెస్టులకు పాల్పడుతున్నారు. కాశీబుగ్గ ఘటనలో ఆలయ ధర్మకర్త మీద కేసు పెట్టిన పోలీసులు... తిరుమలలో భక్తులు చనిపోయినప్పుడు టీటీడీ ఛైర్మన్ మీద ఎందుకు కేసులు పెట్టలేదు ? సింహాచలంలో జరిగిన ఘటనపై ఎందుకు కేసు పెట్టలేదు? పెద్దలకు ఒక న్యాయం, సామాన్యుడికి ఒక న్యాయమా? జరుగుతున్న కక్ష సాధింపు చర్యలను రాష్ట్ర ప్రజలందరూ గుర్తించారు. మీ అక్రమాలు, అన్యాయాలపై ప్రజలందరూ ఏకమై బుద్ధి చెప్పే సమయం వస్తుందని... తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అనిల్ కుమార్ యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు

నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ ను అరెస్టు చేయడంపై ఆ పార్టీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. ఇది ముమ్మాటికీ అక్రమ అరెస్టు అని పేర్కొంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నకిలీ మద్యం కుంభకోణంలో అడ్డంగా దొరికిపోయి, దాని నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే నిస్సిగ్గుగా ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.

"చంద్రబాబు గారూ... మీ నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడ్డ వ్యవహారంలో అడ్డంగా మీరు దొరికిపోయి, దీని నుంచి తప్పించుకోవడానికి నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతూ మా పార్టీకి చెందిన బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగిరమేశ్ ను అన్యాయంగా అరెస్టు చేశారు. ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు. జోగి రమేశ్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను.

గత 18 నెలలుగా ప్రభుత్వం మీది, పాలన మీది. పట్టుబడ్డ నకిలీ మద్యం మీ హయాంలోనిది. పట్టుబడ్డవారిలో మీ పార్టీనుంచి ఎన్నికల్లో పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థి మొదలు, మీతోనూ, మీ కొడుకుతోనూ, మీ మంత్రులతోనూ, మీ ఎమ్మెల్యేలతోనూ, అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగినవారే ఉన్నారు. మీరు తయారు చేసిన మీ నకిలీ మద్యాన్ని అంతా అమ్మేది, మీరు తీసుకు వచ్చిన మీ ప్రైవేటు లిక్కర్ షాపుల్లోనే, మీ కార్యకర్తలు, నాయకులు నడిపే బెల్టుషాపుల్లోనే, పర్మిట్ రూముల్లోనే. మరి తయారీ మీది, చేసిన వారు మీవారు, అమ్మేదీ మీరే, కాని బురదజల్లేది, అక్రమ అరెస్టులు చేసేది మాత్రం మావాళ్లని.

నిన్న కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటకు కారణమైన ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టిమళ్లించడానికి, మొంథా తుపాను కారణంగా కుదేలైన రైతు గోడును పక్కదోవపట్టించడానికి ఈ అక్రమ అరెస్టుకు పాల్పడి, దుర్మార్గానికి ఒడిగట్టారు. నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలంటూ జోగి రమేశ్ హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటిరోజే అరెస్టుకు దిగారంటే చంద్రబాబుగారూ.. మీరు ఎంతగా భయపడుతున్నారో అర్థం అవుతోంది. నకిలీ మద్యం వ్యవహారంలో మీ ప్రమేయం, మీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు భయమెందుకు చంద్రబాబు గారూ? ఎందుకు వెనకడుగు వేస్తున్నారు? మీ జేబులో ఉన్న సిట్ మీరు ఏం చెబితే అది చేస్తుంది. మీరు సిట్ అంటే సిట్.. స్టాండ్ అంటే స్టాండ్. మీ మాఫియా వ్యవహారాల మీద మీరే విచారణ చేయించడం హాస్యాస్పదం కాదా? ఇలాంటి రాక్షస పాలనలో మీ నుంచి ఏమి ఆశించగలం?" అంటూ జగన్ ట్వీట్ చేశారు.

# వైసీపీ డ్రగ్ దొంగలు మరోసారి దొరికారు

బెంగళూరు నుంచి విశాఖపట్నానికి అక్రమంగా తరలిస్తున్న ఎల్ఎస్‌డీ (లైసెర్జిక్ యాసిడ్ డైఇథైలమైడ్) డ్రగ్స్‌ను ఈగల్ టీం, సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. ఈ ఘటనపై రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందిస్తూ వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ డ్రగ్స్ దొంగలు మరోసారి దొరికారంటూ ధ్వజమెత్తారు.

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్రగ్స్ వద్దు బ్రో అంటూ, రాష్ట్ర ప్రభుత్వం క్యాంపెయిన్ ఉద్యమంలా చేపట్టి యువతని రక్షిస్తుంటే, వైసీపీ పార్టీ మాత్రం, యువతని డ్రగ్స్‌కి బానిసలుగా మార్చటానికి, అన్ని ప్రయత్నాలు చేస్తోంది.. కానీ ఈగల్ టీం వాళ్ళకు చెక్ పెడుతోంది. బెంగళూరు నుంచి దురంతో ఎక్స్‌ప్రెస్ రైలులో విశాఖపట్నానికి వస్తుండగా, చరణ్ అనే వ్యక్తిని ఈగల్ టీం, సిటీ టాస్క్ ఫోర్స్

కలిసి పట్టుకున్నాయి. అతని వద్ద నుంచి 36 ఎల్ఎస్‌డీ స్ట్రిప్స్ స్వాధీనం చేసుకున్నారు. విచారణలో, ఈ స్ట్రిప్స్‌ను వైసీపీ స్టూడెంట్ విం?గ్ అధ్యక్షుడు కొండారెడ్డి కోసం తీసుకువస్తున్నట్టు వెల్లడైంది. అనంతరం కొండారెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువతని డ్రగ్స్ బానిసలుగా మార్చటానికి, వైసీపీ విద్యార్థి విభాగం నేతలే రంగంలోకి దిగటంతో, ఆ పార్టీ సమాజానికి ఎంత ప్రమాదకరమో అర్థమవుతుంది" అంటూ అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

## ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం...

### సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం గ్రాండ్ సక్సెస్

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. భారత నేవీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహం %జమీ%-03ను విజయవంతంగా ప్రయోగించింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బాహుబలి రాకెట్ %బాఎవీ3-వీ%5 ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. నిర్ణీత సమయానికి నింగిలోకి దూసుకెళ్లిన %బాఎవీ3-వీ%5 రాకెట్, %జమీ%-03 ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనంతరం రాకెట్ నుంచి ఉపగ్రహం విజయవంతంగా విడిపోయిందని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ ప్రయోగం సంపూర్ణ విజయం సాధించిందని, ఇంజెక్షన్ ప్రక్రియ కచ్చితంగా జరిగిందని వారు తెలిపారు. %+బాూ-7=%గా కూడా పిలిచే ఈ %జమీ%-03 ఉపగ్రహం, భారత నావికాదళానికి ఇప్పటివరకు ఉన్నవాటిలో అత్యంత ఆధునికమైనది. ఇది నేవీ యొక్క అంతరిక్ష ఆధారిత కమ్యూనికేషన్ వ్యవస్థను,

సముద్ర జలాలపై నిఘా సామర్థ్యాన్ని గణనీయంగా బలోపేతం చేయనుంది. నావికాదళం కార్యాచరణ అవసరాలకు తగినట్లుగా పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అనేక అత్యాధునిక భాగాలను ఇందులో అమర్చారు.

సుమారు 4,400 కిలోల బరువున్న ఈ శాటిలైట్, భారతదేశం ప్రయోగించిన కమ్యూనికేషన్ ఉపగ్రహాలలో అత్యంత బరువైనది కావడం విశేషం. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో దేశ రక్షణ వ్యవస్థలో మరో కీలక ముందడుగు పడినట్లయింది.

# జోగి పాపం పండింది

జగన్ పాలనలో నకిలీ మద్యంతో వేలాది మంది ప్రాణాలు తీశారని, వారి భార్యల మాంగళ్యాలు మంటగలిశాయని మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆరోపించారు. మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టుపై మంత్రి స్పందిస్తూ.. జోగి పాపం పండిందని వ్యాఖ్యానించారు. నకిలీ మద్యం వ్యవహారంలో జోగి సూత్రధారి కాగా, పాత్రధారి అద్దేపల్లి జనార్థన్ రావు ముఠా అని ఆరోపించారు. నకిలీ మద్యం తయారు చేయించి బెల్టు షాపులు, ప్రభుత్వ షాపుల్లో అమ్మించాడని జోగి రమేశ్ పై మండిపడ్డారు. జగన్ 'జే' బ్రాండ్ మద్యం వల్ల ఏపీలో లక్షలాదిమంది ఆరోగ్యాలు గుల్ల అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రిగోల్డ్ భూములు కబ్జా చేశారని మంత్రి ఆరోపించారు. ఆఫ్రికాకు పారిపోయే ముందు జనార్ధనరావు మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటికి ఎందుకు వెళ్లాడని మంత్రి సత్య ప్రసాద్ ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ బయటకు వచ్చిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. న్యాయస్థానాల్లో సీసీటీవీ ఫుటేజ్ కు విలువ వుంటుందిగాని జోగి రమేశ్ ప్రమాణాలు, ఒట్టుకు, సవాళ్లకు విలువ ఉండదని చెప్పారు. మాజీ మంత్రికి ఈ కనీస జ్ఞానం కూడా లేదని ఎద్దేవా చేశారు. సీసీటీవీ ఫుటేజీలో స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ ప్రమాణాలతో ప్రజలను వెర్రివాళ్లని చేయాలని జగన్ ముఠా భావిస్తోందని చెప్పారు.

జోగి రమేశ్ ప్రలోభాలతోనే 2022 నుంచి నకిలీ మద్యం తయారీ ప్రారంభించానని అద్దేపల్లి వాంగ్మూలం ఇచ్చింది నిజం కాదా? అని ప్రశ్నించారు. అతడికి రూ.3 కోట్లు ఆశ పెట్టింది, బాల్యం నుంచి వారిద్దరు స్నేహితులనేది నిజం కాదా అని అడిగారు. ఇలాంటి నిజాలు ఎన్నో ఉన్నా జగన్ అతడిని పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. ఇద్దరూ తోడుదొంగలు కాబట్టే చర్యలు తీసుకోలేదన్నారు. తెలుగుదేశం పార్టీ నకిలీ మద్యం తయారీ, అమ్మకాలను సహించదు కాబట్టే జయచంద్రారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసి ప్రభుత్వం కేసు నమోదు చేసిందని చెప్పారు. జయచంద్రారెడ్డిని సస్పెండ్ చేసి టీడీపీ తన నిజాయితీని రుజువు చేసుకుందని మంత్రి సత్య ప్రసాద్ చెప్పారు. వైసీపీ మాత్రం జోగి రమేశ్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేయకపోగా ప్రశ్నించిన వారిపైనే ఎదురుదాడి చేస్తోందని విమర్శించారు. నేరస్తులపై చర్య తీసుకోవడం కక్ష సాధింపు ఎలా అవుతుందని మంత్రి ఈ సందర్భంగా ప్రశ్నించారు. జోగి అరెస్టును కక్ష సాధింపు చర్య అంటూ జగన్ ముఠా చేసే కాకి గోలను రాష్ట్ర ప్రజలు నమ్మబోరని చెప్పారు. నేరస్తులకు కులాలు ఉండవని, వీరు కుల ద్రోహులు కూడా అవుతారని చెప్పారు. వేలాది పేదల ప్రాణాలు తీసిన నకిలీ మద్యం తయారీదారులను అరెస్టు చేసిన సిట్ అధికారులను ప్రజలు అభినందిస్తున్నారని మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు.

## డీఎంకే అఖిలపక్ష సమావేశానికి విజయ్ డుమ్మా...

తమిళనాడులో అధికార డీఎంకే పార్టీకి, నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్‌కు మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (%బా×=%)పై చర్చించేందుకు డీఎంకే ప్రభుత్వం ఆదివారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశాన్ని విజయ్ బహిష్కరించారు. ఈసీ చేపట్టిన ఈ సవరణ ప్రక్రియ పూర్తిగా "రాజ్యాంగ విరుద్ధం, రాజకీయ ప్రేరేపితం, ప్రజాస్వామ్యానికి పెను ముప్పు" అని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు విజయ్ ఒక ఘాటైన ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ వల్ల గతంలో బీహార్‌లో జరిగినట్లే తమిళనాడులో కూడా లక్షలాది మంది మైనారిటీ ఓటర్లను జాబితా నుంచి తొలగించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం 30 రోజుల వ్యవధిలో రాష్ట్రంలోని 6.36 కోట్ల మంది ఓటర్ల వివరాలను ఎలా ధృవీకరిస్తారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. ఈసీ చర్యల్లో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి లోపించాయని, ఇంతటి హడావుడి ప్రక్రియ ప్రజల ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని అన్నారు. డీఎంకే ప్రభుత్వంపై కూడా విజయ్ తీవ్ర విమర్శలు చేశారు. వారిపై ఉన్న అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే డీఎంకే ఈ అఖిలపక్ష సమావేశ నాటకానికి తెరలేపిందని ఆరోపించారు. "ఈసీ నిర్ణయాన్ని నిజంగా వ్యతిరేకిస్తే, కేరళ అసెంబ్లీలో తీర్మానం చేసినట్లుగా డీఎంకే ప్రభుత్వం ఎందుకు చేయలేదు? ఈ సమావేశం ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఆడుతున్న ఓ మోసపూరిత రాజకీయ నాటకం" అని ఆయన అభివర్ణించారు.

పారదర్శకమైన ఓటర్ల జాబితా కోసం విజయ్ ఏడు కీలక సూచనలను కూడా ప్రతిపాదించారు. జాబితాలోని తప్పులను సరిదిద్దడం, నకిలీ ఓట్లను తొలగించడం, అర్హులైన ప్రతి ఒక్కరినీ చేర్చడం, వయస్సు-చిరునామా ధృవీకరణకు ఆధార్ కార్డును అంగీకరించడం, తుది జాబితాను రాజకీయ పార్టీలకు, ప్రజలకు డిజిటల్‌గా అందుబాటులో ఉంచడం వంటివి ఇందులో ఉన్నాయి. ఈ ప్రక్రియలో అవకతవకలు జరగకుండా స్థానిక ప్రతినిధులు, స్వతంత్ర పరిశీలకులను భాగస్వాములను చేయాలని ఈసీని కోరారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు తమ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేసిన విజయ్, నిజమైన ఓటర్లను తొలగించకుండా చూసేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామని, ప్రత్యేక శిబిరాలను పర్యవేక్షిస్తామని ప్రకటించారు. "ప్రజాస్వామ్యం, హక్కులు, న్యాయం కోసం టీవీకే ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుంది" అని ఆయన పునరుద్ఘాటించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణను దుర్వినియోగం చేసే అవకాశం ఉందని తమిళనాడులోని పలు ఇతర రాజకీయ పార్టీలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో విజయ్ విమర్శలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## చెరువులో దిగి చేపల వల లాగిన రాహుల్ గాంధీ...

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో ఓ కొత్త పాత్రలో కనిపించారు. బెగుసరాయ్‌లో మత్స్యకారులతో సమావేశమైన ఆయన, కేవలం వారి సమస్యలు వినడానికే పరిమితం కాలేదు. స్వయంగా నీటిలోకి దిగి, వారితో కలిసి చేపల వల లాగి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఆయన మత్స్యకారులతో పూర్తిగా మమేకమై వారి జీవన విధానం, ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. వీఐపీ పార్టీ అధ్యక్షుడు ముఖేశ్ సహానీతో కలిసి రాహుల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తన అనుభవాలను పంచుకుంటూ, "ఈ రోజు బెగుసరాయ్‌లోని మత్స్యకార సోదరులను కలవడం ఎంతో ఆనందంగా ఉంది. వారి పని ఎంత ఆసక్తికరంగా ఉంటుందో, దానితో ముడిపడి ఉన్న సమస్యలు, పోరాటాలు కూడా అంతే తీవ్రమైనవి" అని పేర్కొన్నారు.

"ప్రతికూల పరిస్థితుల్లోనూ వారి కఠోర శ్రమ, అభిరుచి, వ్యాపారంపై వారికి ఉన్న లోతైన అవగాహన ఎంతో స్ఫూర్తిదాయకంగా అనిపించింది" అని రాహుల్ గాంధీ వివరించారు. బీహార్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో నదులు, కాలువలు, చెరువులు, వాటిపై ఆధారపడిన మత్స్యకారులు ఒక ముఖ్యమైన భాగమని ఆయన అభిప్రాయపడ్డారు. వారి హక్కులు, గౌరవం కోసం తాను ప్రతి అడుగులోనూ అండగా నిలుస్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

## కరూర్ ఘటనకు విజయే బాధ్యుడు.. ఉదయనిధి స్టాలిన్ సంచలన ఆరోపణలు!

- మొదటి పేజి తరువాయి

అధినేత విజయ్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ దుర్ఘటనకు విజయే ప్రధాన బాధ్యుడని ఆయన పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ "కరూర్‌లో జరిగిన దానికి అందరూ బాధ్యులే, కానీ ఒకరు మాత్రం అత్యంత ప్రధాన బాధ్యులుగా ఉన్నారు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో ఆయన నేరుగా విజయ్‌ను ఉద్దేశించారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ ఏర్పాటు చేసిన రాజకీయ ర్యాలీలోనే ఈ విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) విచారిస్తోంది. అయితే, విజయ్‌ను రాజకీయంగా నియంత్రించేందుకే బీజేపీ ప్రభుత్వం సీబీఐని రంగంలోకి దించిందని డీఎంకే ఆరోపిస్తోంది. ఈ దుర్ఘటన జరిగినప్పటి నుంచి డీఎంకే నేతలు విజయ్, ఆయన పార్టీ టీవీకేను బాధ్యులను చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా ఉదయనిధి చేసిన వ్యాఖ్యలతో అధికార డీఎంకే, కొత్తగా ఏర్పాటైన టీవీకే మధ్య రాజకీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ ఆరోపణలు తమిళనాడు రాజకీయాల్లో పెను దుమారం రేపుతున్నాయి.

# నూతన సిఐ మాకినేని శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా టిడిపి నాయకులు

**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 2**

పామూరు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మాకినేని శ్రీనివాసరావును పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఆదివారం సి ఎస్ పురం మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, టిడిపి నాయకులు యన్.సి. మాలకొండయ్య, శ్రీనివాస్ వర్మ, అట్లూరి రామకృష్ణంరాజు తదితరులు సీఐ కార్యాలయంలో శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.




పెన్ పవర్
ప్రకాశం

# అంగరంగ వైభవంగా కోటి దీపోత్సవం

## సాక్షాత్ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామికి పంచామృతాలు, పుష్పాలతో, సుగన్ధ ద్రవ్యాలతో అభిషకం

## గోవిందా నామస్మరణ తో మారుమోగిన ప్రాంగణం

## కోటి దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల దంపతులు









**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 2**

గిద్దలూరు పట్టణం, ఒంగోలు రోడ్డులో పొలంరెడ్డి బాలకృష్ణారెడ్డి సౌజన్యం తో మరియు వారి బృందం, గుంటూరు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోటి దీపోత్సవ వేడుకలు శనివారం రాత్రి కన్నులపండువుగా అంగరంగ వైభవంగా జరిగాయి . కార్తీక మాసంలో మూడు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకల్లో మొదటి రోజు శనివారం 7అడుగుల కృష్ణశిల శ్రీ వెంకటేశ్వర స్వామి ని శుద్ద గంగా జలాలతో వివిధ రకాల పరిమళ పుష్పాల తో సుగన్ధ ద్రవ్యాలతో, స్వామిని అభిషేకించారు,ఈఅభిషేక కార్యక్రమం జరిగినత సేపు ప్రాంగణంలో భక్తులు తన్మయత్వం లో, ఆధ్యాత్మిక చింతనతో ఆనందడోలికల్లో తూలిపోయారు.ప్రాంగణం గోవిందనాంస్మ రణతో మారుమోగి పోయింది అనంతరం శ్రీవారినిసర్వాంగ సుందరంగా అలంకరించి ధూప , దీప ,నైవేద్యాలు సమర్పించారు . దాదాపు గంట సేపు జరిగిన అభిషేక కార్యక్రంలో భక్తులు ఆధ్యాత్మిక చింతనలో తెలియాడారు. ఈ ప్రత్యేక పూజాలు , శాంతి అభిషేక కార్యక్రమాలను భక్తులు నాయనానందకరంగా తిలకించారు . స్వామి దివ్యమంగళ స్వరూపం చూడటానికి రెందుకండ్లు చాలలేదు. ఈకార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు అశోకరెడ్డి దంపతులు ఆద్యంతం పాల్గొని పూజాకార్యక్రమాలు నిర్వహించారు. వేదపండితులు అశోకరెడ్డి దంపతులకు వేదాశీస్సులు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే అశోకరెడ్డి దంపతులు దీపాలు వెలిగిచి కోటి దీపోత్సవ వేడుకల ప్రారంభించారు . ప్రాంగణంలో కోటిదీపాలు వెలిగాయి. దీపకాంతులతో ప్రాంగణం పున్నమి చంద్రుడు డిగివచ్చినట్లు శోభిల్లింది. ఈసందర్బంగా అశోకరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గిద్దలూరు నియోజకవర్గ కేంద్రంలో కార్తీక మాసంలో ఇలాంటి గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించటం ఇదే ప్రథమం అన్నారు. సాక్షాత్తు ఆవెంకటేశ్వరుడే ఏడుకొండలు దిగి గిద్దలూరు వచ్చార అనేలా ఉందన్నారు. ఇంతటి ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందని పేర్కొన్నారు సాక్షాత్ ఆవెంకటేశ్వరుడే ఇక్కడకోలువైనాడనిపించిందని ఇలాంటి అభిషేకం తిరుమల లో కూడా మనం చూడలేమన్నారు. ఆస్వామి గిద్దలూరు నియోజకవర్గ ప్రజలపై , నలుమూలల నుంచి వేలాది సంఖ్యలో ప్రజలు పాల్గొన్న భక్తులపై వారి కరుణా కటాక్షాలు ఉంచాలని ఎమ్మెల్యే అశోకరెడ్డి కోరుకున్నామన్నారు. కార్యక్రమంలో తాము దంపత్ సమేతంగా పాల్గొనటం చాలా ఆనందంగా ఉందని, ఆ భగవంతుడిని ఆశీస్సులు ప్రజలకు ఉండాలని అశోకరెడ్డి ప్రార్ధించారు కార్యక్రమ నిర్వాకులను ఎమ్మెల్యే అభినందించారు.



# మందు బాబుల వీరంగం

## స్థానికుల్లో ఆందోళన..!

## ఆ మార్గంలో రావడానికి భయపడుతున్నా మహిళలు, విద్యార్థినులు.

**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 2**

పుల్లల చెరువు మండల కేంద్రంలో మద్యం మత్తులో వీరంగం సృష్టిస్తున్న మందు బాబులు ప్రజలకు తలనొప్పిగా మారారు. రాత్రివేళల్లో వీరు వీధుల్లో తిరుగుతూ అల్లరి చేస్తుండటంతో స్థానికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.గత శనివారం రాత్రి బస్టాండ్ సమీపంలో ఇద్దరు యువకులు మద్యం మత్తులో మాటామాటా పెంచుకుని ఒకరిపై ఒకరు రాడ్లతో, రాళ్లతో దాడి చేసుకున్నారు. వారిద్దరి గొడవతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా ఉద్రిక్తత చెలరేగింది. చుట్టుపక్కల ఉన్న వారు భయంతో పరుగులు తీశారు. కొంతమంది ముందుకొచ్చి వారిని అడ్డుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.బస్టాండ్‌కు సమీపంలో ఉన్న బ్రాందీ షాపే ఈ సమస్యలకు కేంద్రబిందువుగా మారిందని తెలుస్తోంది. ఊర్లో మధ్యలో షాపు ఉండటంతో మహిళలు, విద్యార్థినులు ఆ మార్గంలో నడవడానికి కూడా భయపడుతున్నారు. ప్రతిరోజూ బస్టాండ్‌కు వెళ్లాలంటే ఆ షాపు ముందు గుండా వెళ్లక తప్పడం లేదు. మందు తాగిన వ్యక్తులు ఎవరి పట్ల ఎలా ప్రవర్తిస్తారో తెలియదనే భయంతో మహిళలు దూరంగా తిరుగుతున్నారు.ఇదే సమయంలో, ఎక్సైజ్ శాఖ అధికారుల నిర్లక్ష్య ధోరణిపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. బ్రాందీ షాపులో సిట్టింగ్ పర్మిషన్ లేకపోయినా, యాజమాన్యం ప్రభుత్వ నియమాలను తుంగలో తొక్కి సిట్టింగ్ ఏర్పాటు చేసి మందు బాబులకు స్వేచ్ఛా వాతావరణం కల్పిస్తోందని స్థానికుల ఆరోపణ. మద్యం తాగి గొడవలు పడుతున్నా, ఆ షాపు వద్ద ఎక్సైజ్ సిబ్బంది కనీసం పర్యవేక్షణ చేయడంలేదని, లంచాల కోసం కళ్లుమూకొని గుడ్డివారిగా ప్రవర్తిన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.రోజూ రాత్రివేళల్లో యువకులు మద్యం మత్తులో తిరుగుతూ తిడుతుంటే భయం వేస్తోంది. పోలీసులు లేదా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోకపోతే, ఊరు బాగుపడదు అని ఒక స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.బ్రాందీ షాపుల్లో సిట్టింగ్‌ను రద్దు చేసి రాత్రి పూట పహారా పెంచండి, మందు బాబుల వీరంగం ఆపండనీ పుల్లల చెరువు ప్రజలు పోలీసులకూ, ఎక్సైజ్ అధికారులను కోరుతున్నారు.

# కొండి కందుకూరులో కోటి సంతకాల సేకరణ



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 2**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కోటి సంతకాల సేకరణ, గ్రామ కమిటీల ఏర్పాటు గురించి కార్యక్రమం కొండికందుకూరు గ్రామ పంచాయతీలో నిర్వహించారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో ఆదివారం కందుకూరు మండలం కొండి కందుకూరు గ్రామంలో సాయంత్రం 7:00 గంటలకు గ్రామంలోని ప్రజలకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాలను గురించి వివరిస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ను ప్రారంభించి వారి నుంచి సంతకాలు సేకరించారు. అనంతరం పార్టీ గ్రామ కమిటీల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు ఈదర రమేష్ బాబు,జిల్లా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఉపాధ్యక్షులు దొడ్డంరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, మండల వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా అధ్యక్షులు పులిచెర్ల పవన్ కుమార్ రెడ్డి, పలుకూరు గ్రామం సోషల్ మీడియా ప్రెసిడెంట్ కొండూరి సుమన్ రెడ్డి, కుండి కందుకూరు గ్రామ సీనియర్ నాయకులు బక్కమంతల కోటేశ్వరరావు, బక్కమంతల రామయ్య, అప్పన బోయిన బ్రహ్మయ్య, రాచగుర్ల నాగేశ్వరరావు, గౌడ పేరు ఆనంద్ రావు, మెండ బాలకృష్ణ, జువ్విగుంట రాజు, గుమ్మా శ్రీకాంత్, మాదుగుల రామారావు, పిర్లా మాలకొండయ్య, గౌడ పేరు మాధవరావు, చిమటా కోటి లింగం, బక్క ముంతల కోటేశ్వరరావు, పిర్లా వెంకటేష్, పందిళ్ళ అంజయ్య, ఉప్పుటూరి శ్రీను, కోనంకి ఎలమంద, చిమిట అల్లూరయ్య, చిమటా ప్రభాకర్, మాదుగుల రాఘవులు, మెండ కళ్యాణ్, మెండ ప్రభాకర్, మెండ మనోహర్, రేణమాల మాల కొండయ్య, కుమ్మర నరసింహారావు, చుండి రమేష్, కోల్లూరి వెంకటేశ్వర్లు, మరియు కొండి కందుకూరు ప్రజలు తదితరులు పాల్గొని కోటి సంతకాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కందుకూరును తిరిగి ప్రకాశంలో కలపాలి

## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఇచ్చిన ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి -మాజీ ఎమ్మెల్యే దివి శివరాం

**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 2**

కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి మరల ప్రకాశం జిల్లాలో చేర్చాలని సీఎం చంద్రబాబు మంత్రి లోకేష్ ఇచ్చిన హామీల నిలబెట్టుకోవాలని మాజీ ఎమ్మెల్యే, కందుకూరు అభివృద్ధి మండలి చైర్మన్ దివి శివరాం అన్నారు. 2022 సంవత్సరంలో అప్పటి వైస్సార్సీపీ ప్రభుత్వం పార్లమెంట్ స్థానాలను అన్నింటినీ జిల్లాలు గా మార్చివేసే క్రమంలో కందుకూరు ను ప్రకాశం జిల్లానుండి నెల్లూరు జిల్లాకు మార్చివేసింది. కందుకూరు ప్రకాశం జిల్లా కేంద్రం అయిన ఒంగోలుకు కూతవేటు దూరం అంటే కేవలం 43 కిలోమీటర్లు ఉంటుంది. కానీ ప్రస్తుత జిల్లా కేంద్రానికి కందుకూరు దాదాపు 120 కిలోమీటర్లు దాకా ఉన్నది. అంటే ఒంగోలు దూరం కన్నా దాదాపు మూడురెట్లు ఎక్కువదూరం కందుకూరును తీసుకెళ్లి జిల్లా కేంద్రానికి వెళ్ళాల్సిన ప్రజలు, అధికారులు అనేక వ్యయ ప్రయాసలకు గురి అవుతున్నారు. అప్పటివరకు నెల్లూరు లో ఉండి తరాలుగా అభివృద్ధికి నోచుకోని కందుకూరు ను ఇంకా కొన్ని ప్రాంతాలను కలిపి అభివృద్ధి చేయాలి అన్న ఆలోచనతో 1970 లో ఒంగోలు జిల్లా గాను 1972 లో ప్రకాశం జిల్లాగాను చెసిన విషయం విధితమే. అప్పటికీ ప్రకాశం వెనుకబడిన ప్రాంతం గానే ఉండగా అనేక పోరాటల ఫలితంగా రామాయపట్నం పోర్ట్ కందుకూరుకు వచ్చింది. అయిన ప్రకాశం జిల్లాకు చెందాల్సిన పోర్ట్ నెల్లూరుకు పోయింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మదనపల్లి తరువాత రెండవ అతిపెద్ద రెవిన్యూ డివిజన్ గా బ్రిటిష్ కాలంనుంచే సబ్ కలెక్టర్ ఆఫీస్ కలిగిన కందుకూరు వెలుగొందుతున్న కాలంలో కందుకూరు ను పూర్తిగా తగ్గించి కేవలం ఐదు మండలాల రెవిన్యూ డివిజన్ చేశారు. ప్రజలు తిరగబడితే దూర ప్రాంతాలు అయిన వరికుంటపాడు, కొండాపురం మండలాలు కలిపారు. విచిత్రం ఏమంటే ఇప్పుడు మదనపల్లి జిల్లాగా మారబోతుంటే అంతే స్థాయి కలిగిన కందుకూరు కేవలం ఒక్క నియోజకవర్గ స్థాయికి దిగజార్చారు.కందుకూరు నుంచి అనేక ప్రభుత్వ శాఖల డివిజనల్, సర్కిల్ కార్యాలయాలు కావలికి సింగరాయకొండ, ఒంగోలు కు నెల్లూరుకు తరలి వెళ్ళిపోయి ప్రస్తుతం కందుకూరు ఒక పెద్ద కుగ్రామంగా మారి పోయింది. ప్రజలు ఏ పనులకు వెళ్ళాలి అన్నా ఈ దూరప్రాంతాలకు వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడింది. ఉద్యోగులు కూడా ఇది రిమోట్ విలేజ్ అని రావడానికి భయపడుతున్నారు. కందుకూరును నెల్లూరు జిల్లాకు మార్చినప్పుడు కందుకూరు ప్రజలు టీడీపీ వైస్సార్సీపీ బీజేపీ సిపిఐ సిపిఎం సిపిఐఎంఎల్, ప్రజా సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు మాలమహానాడు మాదిగ దండోరా లు, పట్టణ ప్రముఖులు అడ్వకేట్లు కలసి కందుకూరు జేఏసి గా ఏర్పడి 55 రోజుల సుధీర్ఘ కాలం రిలే నిరాహార దీక్షలు చేశారు. జాతీయ రహదారి దిగ్బందనం చేశారు. రాస్తారోఖోలు, మానవ హారాలు, స్కూళ్లు, కాలేజీ లు బందులు చేశారు. చలో ఒంగోలు, పాద యాత్రాలు,ఆమరణ నిరాహార దీక్షలు చేశారు. చివరి అస్త్రంగా కందుకూరు నియోజకవర్గం బంద్ చేశారు.అయిన అప్పటి వైస్సార్సీపీ ప్రభుత్వం ప్రజాభిప్రాయాలకు విరుద్ధంగా చెమిటివాని ముందు శంఖం ఊదినట్లుగా మిన్నకుండి పోయి కందుకూరు ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసింది. అందుకు ప్రతిఫలంగా 2024 ఎన్నికల్లో లో కందుకూరు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా 18,000 ఓట్లతో చిత్తు గా ఓడిపోయింది. ప్రజలు ఆ విధంగా తమ తీర్పు ఇచ్చారు. దగ్గరలోని జిల్లా కేంద్రం ఒంగోలు కు అలవాటుపడ్డ కందుకూరు ప్రజలు నెల్లూరు వెళ్ళడానికే ఇష్టపడడం లేదు.అధికారులు కూడా జిల్లా కేంద్రం నెల్లూరు వెళ్లాలంటే కనీసం ముందురోజు వెళ్లి ఉండాల్సిన వస్తున్నది. అలాగే అనేక కార్యాలయాలు వివిధ ప్రాంతాలకు తరలి వెళ్లిన కారణంగా ప్రజలు అధికారులు నెల్లూరు ఒంగోలు కావలి సింగరాయకొండ వెళ్ళాల్సిరావడం శాపంగా భావిస్తున్నారు. కందుకూరు పట్టణంలో వ్యాపారాలు పూర్తిగా పడిపోయినాయి. సర్టిఫికెట్ల విషయంలో విద్యార్థుల తిప్పలు అన్నీ ఇన్నీ కావు. కందుకూరు ను నెల్లూరుకు మార్చి ప్రజలను మానసిక ఆర్ధిక శారీరక శ్రమలకు గురించేయడం క్షంతవ్యం కాదు 2024 ఎన్నికల ప్రచారం లో భాగంగా కందుకూరు వచ్చిన ఇప్పటి ముఖ్యంమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో కందుకూరు ను తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతాము అని స్వయంగా ఆయనే హామీ ఇచ్చారు.




మంత్రి లోకేష్ 2024 లో తన యువగళ పాదయాత్ర లో కందుకూరు వచ్చినప్పుడు ఇదే హామీ ఇచ్చి ఉన్నారు. ఈ దిశలో భాగంగా నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల ఏర్పాటులో జరిగిన అన్ని పొరపాట్లు సరిచేయడానికి ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించడం వారి ఇప్పటికే తమ తమ నివేదికలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ని కలవడము చకచకా జరుగుతున్నాయి. రేపు 7 వ తేదీ న జరుగబోయే మంత్రివర్గ సమావేశంలో కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లా లో కలపాలని, కందుకూరు ను ఆనుకుని ఉన్న పొన్నలూరు,, కొండపి, జరుగుమల్లి సింగరాయకొండ,కందుకూరు, ఉలవపాడు, గుడ్లురు, లింగసముద్రము, వలేటివారిపాలెం మండలాలతో కందుకూరు డివిజన్ ను పునః నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రివర్గ ఉప సంఘానికి విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు అభివృద్ధి మండలి సభ్యులు తోకల వెంకటేశ్వర్లు, పాలేటి కోటేశ్వరరావు, బూసిసురేష్ నేతి మహేశ్వరరావు,.పొడపాటి శ్రీనివాసులు,చింతరాబోయిన నరేష్, అయ్యన్న,పులిచర్ల వెంకట సుబ్బారెడ్డి, గోపాల్,ముప్పవరపు కిషోర్,కాకుమాను మాధవ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన స్వాగతం

**విశ్వబ్రాహ్మణుల సంక్షేమం, యువత అభివృద్ధి పట్ల చర్చ సంఘ సేవలను అభినందించిన చైర్మన్ పార్వతమ్మ.**



**గిద్దలూరు,పెన్ పవర్ నవంబర్ 2**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఒంగోలు వెళ్తూ మార్గమధ్యలో గిద్దలూరు విశ్వబ్రాహ్మణ సంఘం ఆహ్వానం మేరకు గిద్దలూరు లో ఆగి, స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దత్తాచారిని కలిశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు చైర్మన్ కమ్మరి పార్వతమ్మను శాలువా పూలమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. సమావేశంలో కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సంక్షేమం, సంఘ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహక పథకాలు, మహిళల ఆర్థిక స్థిరత్వం వంటి అంశాలపై కులంకషంగా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, కార్పొరేషన్ ద్వారా వివిధ పథకాలు, రుణ సౌకర్యాలు, విద్యా ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. గృహ నిర్మాణం, విద్యారుణాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు వంటి పథకాలను మరింత మంది లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పార్వతమ్మ వివరించారు. విశ్వబ్రాహ్మణ యువత తమ సామాజిక బాధ్యతను గుర్తించి, సేవా కార్యక్రమాలలో ముందుండాలని పిలుపునిచ్చారు. "సంఘబలంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని. మన సమాజం కలసికట్టుగా ఉంటే ప్రభుత్వ పథకాలు అందరికీ చేరుతాయి" అని ఆమె పేర్కొన్నారు. చైర్మన్ ను కలిసిన వారిలో గిద్దలూరు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు షరాబు దత్తాచారి, గౌరవాధ్యక్షులు దొడ్డోజు రంగాచారి, సంఘ సభ్యులు కమ్మరి కృష్ణమాచారి, షరాబు నరసింహ చారి, గూడలూరు శంకరాచారి, ప్రొద్దుటూరి సాయికుమార్ ఆచారి, బి.గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ కళావేదిక,ప్రకాశం జిల్లా మహిళా కార్యదర్శి గాఎస్. కె.షకీలా




**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 2**

గిద్దలూరు లో రైల్వే ఉద్యోగి గా పనిచేస్తున్న ఎస్.కె . షకీలా ,శ్రీ శ్రీ కళావేదిక,ప్రకాశం జిల్లా మహిళా కార్యదర్శి గా ఎంపికయ్యారు. ఆమె రైల్వే ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే సామాజిక స్పృహతో కూడిన ఆలోచనలను కవిత్వంలో మలచి మనసుకు ముద్ర వేసే సాహిత్యం తన సొంతం చేకుని సాహిత్య ప్రియులను రంజింపచేస్తున్నారు అలతి అలతి పదాలతో స్ఫూర్తిదాయకమైన కవిత్వాన్ని సృష్టిస్తూ, అనేక సాహిత్య పోటీలలో విజేతగా నిలిచారు. ప్రతిభాశాలిగా కవయిత్రిగా, రచయిత్రిగా, యాంకర్, అనౌన్సర్‌గా పేరుప్రఖ్యాతులు గడించారు. షకీలా సాహిత్యాన్ని , ప్రతిభా పాటవాలను పరిగణనలోకి తీసుకున్న అంతర్జాతీయ సాహిత్య-సాంస్కృతిక సంస్థ శ్రీ శ్రీ కళావేదిక, ప్రకాశం జిల్లా మహిళా కార్యదర్శిగా ఆమెను ఎంపికచేసింది. ఇది గిద్దలూరుకే గర్వకారణం. జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణ సారథ్యంలో, చైర్మన్ కత్తిమండ ప్రతాప్ మార్గనిర్దేశకత్వంలో ఈ నియామకం శ్రీ శ్రీ కళావేదికకు మరింత గౌరవాన్ని చేకూర్చింది. ఈసందర్భంగా షకీలా ను పలువురు రైల్వే ఉన్నతాధికారులు , ఉద్యోగులు సాహిత్యాభిమానుల అభినందిస్తున్నారు.

# ఎవరు దొంగిలించలేని సంపద విద్య

### ఆత్మీయ అభినందనీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల







**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 2**

గిద్దలూరు పట్టణం ఎమ్ బి ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఏర్పాటు చేసిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గిద్దలూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందనీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని ముందుగా ఇతర మండలాల నుండి గిద్దలూరు మండలం కి విచ్చేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు ముందుగా స్వాగతం పలికారు కొత్తగా ఉపాధ్యాయులుగా నియమితులు అయిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని ఒక ఉపాధ్యాయుడు ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దేదుకు , సమాజంలో మంచి గుర్తింపు ఎదుగుదలకు కృషి చేస్తున్నారని విద్య ఎవరు దొంగలిచలేని తరిగిపోని గొప్ప సంపద అని దేశంలో అక్షరాస్యతను పెంచి మూఢనమ్మకాలు దూరం చేసి అభివృద్ధికి విద్య ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మీ వంతుగా ఇంకా ఎంతోమందిని ఉన్నంతగా తీర్చిదిద్దాలి అని కోరుకుంటున్నామన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ఎమ్మెల్యే ను శాలువా పులమాలతో ఘనంగా సన్మానించారు . కార్యక్రమంలో మండల ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు కొత్తగా నియమితులఅయిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ సహాయక చర్యలు విస్తృతం చేయాలి

*- జిల్లా కార్యదర్శి ఎస్.కె. మాబు - ఎన్యుమరేషన్ పారదర్శకంగా నిర్వహించాలి*

*- శాశ్వత ప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టాలి - సిపిఎం డిమాండ్*




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 02**

మొంథా తుఫాన్ మిగిల్చిన అపార నష్టాన్ని సకాలంలో అంచనా వేసి బాధితులందరకీ తక్షణ సాయం అందించడంతో పాటు శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఆదివారం నాడు స్థానిక సుందరయ్య భవన్ లో; ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్.కె. మాబు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల జిల్లా కకావికలమైందని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు వెల్లడించిన తుఫాన్ నష్టం వివరాలు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లా;వ్యాప్తంగా కేవలం 25,685 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు పేర్కొన్నప్పటికీ, వాస్తవానికి ఇంకా ఎక్కువ విస్తీర్ణంలో పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. ముఖ్యంగా ప్రత్తి, సజ్జ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని , మిర్చి, మొక్కజొన్న, వేరుశనగ పంటలు కూడా నష్టాన్ని; పోయాయని తెలిపారు. తీరప్రాంతాల్లో రొయ్యల చెరువులు, ఉప్పు కొటార్లు ముంపుకు గురయ్యాయని చెప్పారు. వరదల వల్ల పశ్చిమ ప్రాంతంలో పశువులు, గొర్రెలు, మేకలు మృతి చెందాయన్నారు. ఒంగోలు నగరంలోనే ఒక్కరోజులో 25.72 సెంటీమీటర్ల భారీ వర్షంవల్ల 25 కాలనీలు మునిగిపోయాయని, సుమారు 20 వేల మంది పునరావాస కేంద్రాలు, బంధువుల ఇళ్ళలో ఆశ్రయం పొందారని వివరించారు. ఒంగోలు నగర పరిధిలోనే 10 వేలకుపైగా కుటుంబాలు నిత్యావసర వస్తువులు, టీవీ, ఫ్రిడ్జ్, వాషింగ్ మిషన్లు,; వంటి గృహోపకరణాలు కోల్పోయినప్పటికీ; జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్లు కేవలం 9,051 కుటుంబాలకు మాత్రమే నష్టం నమోదు చేయడం పట్ల తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. అధికారులు; ఎన్యుమరేషన్ ప్రక్రియను పునఃస్సమీక్షించి, పూర్తి స్థాయిలో పారదర్శకంగా సర్వే నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరికి పంట, ఆస్తి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అధికారులు ప్రకటించిన బాధితుల కుటుంబాల సంఖ్య సరికాదన్నారు. తీర ప్రాంత మండలాలు కొత్తపట్నం, సింగరాయకొండలో ఎక్కువ గ్రామాలు,; ఒంగోలు, నాగులుప్పలపాడు, టంగుటూరు మండలాల్లో కొన్ని గ్రామాలు ముంపుకు గురై, మంత్రి డాక్టర్ డివిఎస్ బివి స్వామి,జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జిల్లా స్థాయి అధికారులు, శాసనసభ్యులు విస్తృతంగా పర్యటించి ఆయా గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వం సాయం అందిస్తుందని భరోసా కల్పించి తీరా సాయం అందించే సమయానికి బాధితుల సంఖ్యను కుదించడం సరికాదని హితవు పలికారు.తుఫాన్ నేపథ్యంలో తమ పార్టీ కార్యకర్తలు కూడా ముంపు ప్రాంతాల్లో పర్యటించారాని,జరిగిన నష్టాన్ని తమ పార్టీ కూడా అంచనా వేసిన అంశాన్ని గుర్తుకు తెచ్చారు. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచించి సమగ్రమైన సర్వే చేపట్టి ప్రతి బాధితునికి సాయం అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన బాధితులతరపున ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు. కాగా తరచూ ఒంగోలు నగరాన్ని ముంచెత్తుతున్న పోతురాజు కాలువ, నల్లవాగు ఆక్రమణలు తొలగించి అభివృద్ధి పరచలన్నారు. నల్లవాగు ప్రారంభం నుంచి సముద్రంలో కలిసే వరకు తేటుపురం, గుండమాల ప్రాంతాల్లో నీటి ప్రవాహ మార్గాలను ఆక్రమించారని,రొయ్యల సాగు జరుగుతోందని మాబు ఆరోపించారు. ఈ ఆక్రమణలను వెంటనే తొలగించకుంటే భవిష్యత్తులో మరింత తీవ్రమైన వరద ముప్పు తప్పదని హెచ్చరించారు. ఈ రెండు కాలువల ఆక్రమణలు తొలగించడం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అదేవిధంగా గుళ్ళకమ్మ రిజర్వాయర్ నుంచి 9టిఎంసిల నీరు విడుదల చేయడంతో మద్దిపాడు, కొలచనకోట, నాగన్నపాలెం, వెల్లంపల్లి, ఏడుగుళ్ళపాడు, రాచవారిపాలెం, ఇనమనమెళ్లూరు తదితర గ్రామాలు ముంపుకు గురయ్యాయన్నారు.పలు చోట్ల చెరువులకు గండ్లు పడటం, వంతెనలు కూలిపోవడం విద్యుత్ స్థంబాలు పడిపోవడంతో పాటు,కురిచేడు మండలం బోదనంపాడులో కొత్తగా నిర్మించిన మంచినీటి ట్యాంకు కుప్పకూలిపోయిందన్నారు. ఇటువంటి తుఫాన్ సహాయక చర్యలతో పాటు భవిష్యత్తులో శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజల నష్టాలను పూడ్చడంలో నిర్లక్ష్యం చూపితే ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని; పార్టీ జిల్లా కమిటీ హెచ్చరించింది. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్,; జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు, ఎం రమేష్; జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటా - ఎమ్మెల్యే దామచర్ల

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 02**



విశ్వబ్రాహ్మణులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘం 31వ కార్తీక వన సమారాధన మహోత్సవంలో పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పేర్కొన్నారు. ఒంగోలు దక్షిణ బైపాస్ రోడ్డు లోని కాఫీ బార్ వెనకాల విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘం 31వ కార్తీక వన సమారాధన మహోత్సవంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్దన్ మాట్లాడుతూ గతంలో కళ్యాణ మండపానికి ఇచ్చిన స్థలం 50 లక్షలు అయిందని ఇప్పుడు అది కోట్ల రూపాయల విలువ చేస్తుందన్నారు అన్నారు. కళ్యాణం మండపానికి సిమెంట్ రోడ్డు వేయిస్తానని, అలాగే మండపానికి కిటికీలు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తానని అన్నారు. విశ్వబ్రాహ్మణల అందరూ కలిసిమెలిసి ఉండాలని అందరూ ఒక త్రాటిపై కి రావాలని కలిసి ఉంటేనే ఏ పనైనా త్వరగా చేసుకోవచ్చని అన్నారు. సొంత స్థలం లేని విశ్వబ్రాహ్మణులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి లిస్ట్ తయారు చేసి ఇస్తే అందరికీ రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకువస్తే దాన్ని పరిష్కరిస్తామని, ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ, కిరణ్ కుమార్ , ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు , నగర అధ్యక్షులు బండారు మదన్, 33 వ డివిజన్ అధ్యక్షులు నల్లూరు రవి, 37వ డివిజన్ అధ్యక్షులు మేడికొండ మోహన్ రావు, ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు రావూరి లక్ష్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సానల విశ్వరూప చారి, ప్రధాన కార్యదర్శి నూతక్కి మల్లేశ్వరరావు , కోశాధికారి రంగనాయకులు , ఆర్గనైజింగ్ సెక్రటరీ యద్దనపూడి శివప్రసాద్ , కందుకూరి పూర్ణచంద్రరావు, కార్యవర్గ సభ్యులు, విశ్వబ్రాహ్మణ సంఘం రిటైర్డ్ ఎంప్లాయిస్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాచర్ల అయ్యప్ప స్వామి గుడిలో అన్నదాన కార్యక్రమం



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 2**

రాచర్ల మండలం రాచర్ల గ్రామంలో అయ్యప్ప స్వామి గుడి సన్నిధిలో ప్రతి సంవత్సరంలానే ఈ సంవత్సరం కూడా మొదటి రోజు అయ్యప్ప,ఆంజనేయ,వెంకటేశ్వర,భవాని, శివ మాలాధారణ స్వాములకు రాచర్ల స్పందన విద్యాసంస్థల అధినేత పేర్ల పరమేశ్వర రెడ్డి, పద్మావతి, ల కుమారుడు సుధీర్ కుమార్ రెడ్డి (డైరెక్టర్), కోడలు సుస్మితా రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమం నవంబర్ 1న మొదలై డిసెంబర్ 14వ తారీకు వరకు మధ్యాహ్నం సాయంత్రం రెండుపూటలా కొనసాగుతుందని తెలిపారు.అన్నదానానికి సహకరించిన అన్నదాతలను ఘనంగా సత్కరించారు. అన్నదాతకు వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలతో అష్ట అశ్వర్యాలతో శ్రీ శ్రీ హరిహర సుతుడు అయ్యప్ప స్వామి సదా కాపాడాలని భక్తులు కోరుకున్నారు.

## జమ్మిదోర్నాల పాలెంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేటికరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ ప్రజా ఉద్యమం





**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 2**

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని ఆదివారం డిమాండ్ చేశారు వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా దోర్నాల మండలం,జమ్మిదోర్నాల పాలెంలో గడప గడప కి వెళ్లి సంతకాలు సేకరణలో పాల్గొన్న ఎస్సీ నాయకులు చాట్ల గంగయ్య, పులుకూరి కోటేసు, చాట్ల ఇర్మియ, పులుకూరు బాల యేసు, పులుకూరి సాల్మన్,పులుకూరి పెద్ద యోహాను, పులుకూరి తదితరులు పాల్గొన్నారు గోపాల్,రాచీటీ దేవ సహాయం,మరియు వైస్సార్సీపీ మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు డివిజన్ ప్రభుత్వ ఖాజీగా మౌలానా ఆరిఫ్ నియామకం





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 02**

ఒంగోలు నగరంతో పాటు ఒంగోలు డివిజన్ పరిధిలో ముస్లిం సామాజిక వర్గానికి నిఖా (వివాహాలు) జరిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒంగోలు నగరానికి చెందిన మౌలానా షేక్ ఆరిఫ్ ను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఒంగోలు నగరంతో పాటు ఒంగోలు రెవెన్యూ డివిజన్ పరిధిలో ముస్లిం వివాహాలు జరిపించేందుకు ఖాజీ (పురోహితులు)గా తనను సిఫార్సు చేసిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావుని మౌలానా ఆరిఫ్ మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం 10 సంవత్సరాలు ఖాజీగా విధులు నిర్వహించేందుకు తనను నియామకం చేసిందని మౌలానా ఆరిఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు షేక్ కఫిల్ భాష, పఠాన్ హనీఫ్ ఖాన్, తెదేపా నగర మైనారిటీ నాయకులు నాయకులు పఠాన్ నాయబ్, షేక్ మస్తాన్ వలి, షేక్ అల్లా బక్షు, షేక్ సుల్తాన్, సయ్యద్ అల్లాబక్షు, పఠాన్, అహ్మద్ భాషా, షేక్ బాషా, ఖబరస్తాన్ కమిటీ కార్యదర్శి షేక్ జిలాని, టైర్ షాపు గౌస్, గోల్డు ఆసిఫ్, గోల్డు సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## నారకొండ నారాయణ స్వామి సన్నిధిలో టిడిపి నాయకులు పూజలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 2**

మండలంలోని రెడ్డి గారి కొత్తపల్లి పంచాయతీ పరిధిలో గల ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రం నారకొండ శ్రీ నారాయణస్వామి ఆలయంలో స్వామివారికి ప్రీతికమైన రోజు ఆదివారం కావడంతో భక్తిశ్రద్ధలతో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రేనాటి వెంకటేశ్వర్లు, మాజీ మండల టిడిపి అధ్యక్షులు గ్రంధి హేమసుందరం, హరి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు గోత్రనామాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారకొండ శ్రీ నారాయణస్వామి క్షేత్రం ఈ ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా ఈ పవిత్ర క్షేత్రాన్ని దర్శించుకుని స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని కోరారు.

## గ్రంధాలయంలో విజిలెన్స్ అవర్ నెస్ వీక్



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 2**

ప్రతి విద్యార్థి విజేలెన్స్ అంటే ఏమిటో, వాటి ప్రాధాన్యతను కచ్చితంగా తెలుసుకోవాలని ప్రధానోపాధ్యాయులు మురళి గోపాల్ అన్నారు. ఆదివారం స్థానిక శాఖ గ్రంధాలయంలో విజిలెన్స్ అవర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు విజిలెన్స్ అనే అంశం పై వివరిస్తూ, వారినుండి ప్రశ్నలు సమాదానాలు రాబట్టారు.విద్యార్థులకు ఎ బి సెక్షన్లుగా క్విజ్ నిర్వహించి వారిలోని ప్రతిభను వెలికితీశారు.చదవడం మాకిష్టం అనే కార్యక్రమం ద్వారా విద్య యొక్క ప్రాధాన్యతను, చదువు మేధా సంపత్తిని పెంచడమే కాకుండా గౌరవప్రధమైన స్థానం ఇస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు కటికెలా ఝన్సీ,ఇంతీయజ్, రవుఫ్, ఆవులయ్య పాల్గొన్నారు.

## నారాయణస్వామి సన్నిధిలో మన్నేపల్లి కార్తీక్ నాయుడు పూజలు

**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 2**

జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం మండల తెలుగు యువత నాయకులు పంచాయతీ వార్డు సభ్యులు మన్నేపల్లి కార్తీక్ నాయుడు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ గోత్రనామాలతో మంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించి, స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. మన్నేపల్లి కార్తీక్ నాయుడు భక్తి భావంతో స్వామివారిని దర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు పూజా కార్యక్రమంలో సంగిశెట్టి పీరయ్య నాయుడు, తీకెనం బాబురావు , పోకల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.



# నారాయణస్వామి సన్నిధిలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు





**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 2**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం స్వామివారికి ప్రీతికమైన రోజు కావడంతో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు అలాగే కార్తీక మాసం కావడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది స్వామివారికి అభిషేకం, మహా నివేదన గోపూజ కార్యక్రమాలను అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ వేదమంత్రాలతో నిర్వహించగా ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షించారు ఉదయం నుండి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకం గోపూజ మహా నైవేద్యం కార్యక్రమాలను భజంత్రీల మేళ తాళాల నడుమ అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు పంచామృతాలతో స్వామివారి మూలవిరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో పూలమాలల అలంకరణతో అలంకరించారు గోపూజ కార్యక్రమం అలాగే భజంత్రీల మేళ తాళాలతో పొంగలిని మహా నైవేద్యంగా గుడి చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి స్వామివారికి మహా నైవేద్యం సమర్పించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో గోత్ర నామాలతో భక్తులను ఆశీర్వదించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించారు ఈ కార్యక్రమాలలో మండల తెలుగు యువత నాయకులు పంచాయతీ వార్డు సభ్యులు మన్నేపల్లి కార్తీక్ నాయుడు, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయ రెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, సంగిశెట్టి పీరయ్య నాయుడు, తీకెనం బాబురావు, పోకల మాల్యాద్రి, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## భైరవకోనను సందర్శించిన సీఐ మాకినేని శ్రీనివాసరావు

### భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

### సిఐ మాకినేని శ్రీనివాసరావు



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 2**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పర్యాటక శైవ పుణ్యక్షేత్రమైన భైరవకోన ఆలయాన్ని ఆదివారం పామూరు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ మాకినేని శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ పరిసరాలను పరిశీలించి భక్తుల రాకపోకల సౌకర్యాలపై సమాచారం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాకినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ నవంబర్ 5న జరగనున్న కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు, పర్యాటకులు భారీ సంఖ్యలో భైరవకోన ను సందర్శిస్తారని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు కార్తీక మాసం రెండో సోమవారం మరియు కార్తీక పౌర్ణమి రోజున భైరవకోన కొండపైకి టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలకు ప్రవేశం ఉండదని, వాహనదారులు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాలను కొండ క్రింద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాల్లో నిలపాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లోని జరపాతం వద్ద భక్తుల భద్రతకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ఈ సందర్శనలో స్థానిక ఎస్సై వెంకటేశ్వర నాయక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి జయంతి మహోత్సవములు



**దొనకొండ నవంబర్ 2 పెన్ పవర్**

మండల కేంద్రంలో విరాట్ నగర్ లో నీ శ్రీ ఆనంద ఆశ్రమంలో కార్తీక శుద్ధ ద్వాదశి పురస్కరించుకొని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి పంచ సప్త దశౌతర శతుశ్యత 417వ జయంతి మహోత్సవములు ఘనంగా నిర్వహించారు ఉదయం 5 గంటల నుండి క్షీరాభిషేకం పంచామృత అభిషేకాలు గణపతి పూజ శ్రీ వీరబ్రహ్మ అష్టోత్తర సహస్రనామార్చనలు శ్రీ కాళికాంబ సప్తశతి పారాయణం చూర్ణిక స్తోత్రం పారాయణం చేసి మహా నైవేద్య సమర్పించి మంగళ హారతులు ఇచ్చారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు శ్రీ భైరవానంద స్వామి తీర్థప్రసాదలు అందజేయగా ఉభయ దాతలు దొనకొండ వాస్తవ్యులు బోరి గొర్ల ఉషా మురళి దంపతులు అన్నదానం చేశారు.



## శాసనసభ్యులు ఉగ్రకు ఆర్యవైశ్య వనభోజన మహోత్సవాలకు ఆహ్వానం

– ఈనెల 9న అంగరంగ వైభవంగా నిర్వహణ



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, నవంబర్ 2**

పట్టణంలోని ఏటిఆర్ గార్డెన్స్ లో పరమ పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా ఈనెల 9న కనిగిరి ఆర్యవైశ్య సంఘం నేతృత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్న ఆర్యవైశ్యుల వనభోజన మహోత్సవాలలో పాల్గొనవలసిందిగా శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని జాతీయ వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు, శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు, రాష్ట్ర జనసేన నాయకులు, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవకి వెంకటేశ్వర్లు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపూటి వెంకటేశ్వర్లు ఆహ్వానించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు ఉగ్రను ఆర్యవైశ్య సంఘం తరపున దేవకి వెంకటేశ్వర్లు, రాచపూటి వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవకి శ్రీనివాసులు, బచ్చు రమేష్, వేమా సత్యం, నార్లపాటి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి స్వామి



**(టంగుటూరు ,పెన్ పవర్ నవంబర్ 2)**

ప్రకాశం జిల్లా సింగరాయకొండలోని ఎఆర్ చి,జివిఆర్ జూనియర్ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న అంతర్ జిల్లాల హ్యాండ్ బాల్ గవర్నమెంట్ 2025 26 అండర్ 19 బాయ్స్ అండ్ గర్ల్స్ పోస్టర్ని తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించిన మంత్రి డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి గారు.

## నిరాశ్రయులకు నిత్యావసర వస్తువుల పంపిణీ





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 02**

ప్రీతం వర్షిత హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు వంకాల పాటి సాంబశివరావు కవితల కుమారుడు ప్రీతం 23 జన్మదిన పురస్కరించుకొని 100 మంది బాధితులకు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ప్రీతమ్ వర్షిత హెల్పింగ్ హాండ్స్ ట్రస్టు నిర్వాహకులు కొమ్మి రమణయ్య, రాజేశ్వరి ఆధ్వర్యంలో ఒంగోలు వాసవి అపార్ట్మెంట్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో నగరంలో నిరాశ్రయులైన వంద మందికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ఈ సందర్భంగా ఒంగోలు శివాలయంలో అన్న సంతర్పణ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్ భాష ,షహనాజ్ , ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, నూకతోటి శరత్ బాబు, మారెళ్ళ రాజేశ్వరి వంకాయలపాటి సత్యవతి, అనంతలక్ష్మి, సునీత,ఉష తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 02**

విద్యుత్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంట వరకు ముంగమూరు రోడ్డు , జెడ్ పి కాలనీ,కొత్త డొంక, జర్నలిస్ట్ కాలనీ,సుబ్బయ్య నగర్, మర్రిచెట్టు కాలనీ, ప్రగతి నగర్ గాంధీనగర్ ఎక్స్టెన్షన్, మర్రి చెట్ల కాలినీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం కలదని టౌన్ విద్యుత్ డి.ఇ.ఇ. కె.వి.పి. రంగారావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా కోరారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే ఏలూరి పర్యటన



**చిన్నగంజాం ,పెన్ పవర్, నవంబర్ 01**

సోమవారం ప్రియతమ నేత, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చిన్నగంజాం మండలంలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు శ్రీ సీతారామస్వామి దేవస్థానం శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొంటారు. అనంతరం నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది ఓ ప్రకటనలో తెలిపారు.

# నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టు..

## ఎమ్మెల్యే గల్లా మాధవి..






**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 02.**

ప్రజల ప్రాణాలతో ఆటలాడిన వారెవరైనా, ఏ వర్గానికి చెందిన వారైనా చట్టం ముందు తప్పించుకోలేరన్న మాధవి. నేను కూడా బడుగు బలహీన వర్గాలకు చెందిన ఆడపడుచునే. బడుగు, బలహీన వర్గాల పేరుతో జగన్ చేస్తున్న కుళ్ళు రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నాం. చట్టం ముందు అందరూ సమానమే. జోగి అరెస్ట్ తో ప్రజాస్వామ్యానికి న్యాయం జరిగిందనే సంకేతం.

# కొండవీడు ఘాట్ రహదారి మరమ్మతుల కోసం మూసివేత





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 02:**

ఎడ్లపాడు: మండల పరిధిలోని కొండవీడులో తుపాను కారణంగా కొండచరియలు కూలిన నేపథ్యంలో ఘాట్ రోడ్డు మరమ్మతు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పల్నాడు జిల్లా అటవీ అధికారిణి కృష్ణప్రియ ఆదివారం ఘాట్ రోడ్డులో జరుగుతున్న తొలగింపు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంలో ఆమె మాట్లాడుతూ, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కొండలపై నుంచి ఊటనీటితో పాటు బండరాళ్లు జారే ప్రమాదం ఉన్నదని తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా ప్రస్తుతానికి ఘాట్ రోడ్డు మీద భారీ వాహన రాకపోకలను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. ముందస్తు జాగ్రత్తలో భాగంగా ఆదివారం మరియు సోమవారం రోజుల్లో ఘాట్ రోడ్డు మూసివేస్తున్నామన్నారు. పర్యాటకులు ఈ రెండు రోజుల్లో కొండవీడు దర్శనానికి రావద్దని, పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చిన తరువాత రాకపోకలను పునఃప్రారంభిస్తామన్నారు.

# సియస్ఆర్ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన..డాక్టర్ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్..

**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 02**

మమతా, మమకారం తప్ప మోసం అంటే తెలియని అంబేద్కర్ ఆశయాలను గుండెలలో నింపుకున్న నా దళిత సోదర సోదరీమణులకు హృదయపూర్వక నమస్కారాలు అందరికంటే ముందు ఎర్రంరెడ్డి అనిల్ రెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసుకోవాలి. ఆయనకు ఈ ప్రాంతంతో ఎలాంటి సంబంధం లేకపోయినా అమెరికాలో నాతో ఉన్న పరిచయంతో పేదలకు సహకారం అందించాలనే నిశ్చయంతో అనిల్ రెడ్డి ముందుకు వచ్చారు. ఇలా వారు చేయబోయే సహకారాన్ని మా చేతులకు అందిస్తే ఎలాంటి అన్యాయం జరగబోదు అని నమ్మి, మాకు ఈ బాధ్యత అప్పగించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం. సీస్సార్ నిధులు అందుబాటులో ఉన్నాయి మీకు ఎక్కడ కమ్యూనిటీ హాల్ కావాలని ధూళిపాళ్ల ని అడిగితే ఆయన మొట్టమొదటిగా ఎంపిక చేసిన ప్రాంతం మీ లూథర్ గిరి, యువజన నగర్ ప్రాంతం. గతంలో ఐదేళ్ల పాలన చేసిన ఒక ప్రభుత్వాన్ని చూశారు.. ఇప్పుడు మా ప్రభుత్వాన్ని చూస్తున్నారు. ఈ రెండు ప్రభుత్వాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తూ ఉన్నారు. ఎవరు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు, అభివృద్ధి చేస్తున్నారు, ఏ నాయకుల సమర్థులు అన్న విషయాన్ని ప్రజలందరూ ఒక్కసారి ఆలోచిస్తే స్పష్టమైన సమాధానం కళ్ళ ముందు నిలుస్తుంది. ఇలా ఈ రోజున కమ్యూనిటీ హాల్ ను కాంట్రాక్టర్లను మేమే తీసుకువచ్చి, నిధులను కూడా మేమే తీసుకుని వచ్చి మీకు నిర్మింపజేసి అందుబాటులోకి తేగలుగుతున్నాం. ప్రజలకు ఎలాంటి భారం లేకుండా, కష్టం తెలియకుండా రాబోయే ఆరు నెలల్లో ఈ నిర్మాణాన్ని మీకు అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. మీ అందరి అభిమానంతో ఎన్నికల ముందు ఇక్కడికి వచ్చినప్పుడు 'నీతి నిజాయితీతో నేను సంపాదించిన ప్రతీ పది రూపాయలకి నాలుగు రూపాయలు టాక్స్ లు కట్టి సంపాదించానే





తప్ప.. మీలా మట్టి అమ్మానా? మైనింగ్ అమ్మానా? అలాంటి నిజాయితీ కలిగిన నా డబ్బుకున్న పవర్ మీ డబ్బుకు లేదు బ్రదర్! ' అంటూ ధైర్యంగా చెప్పగలిగాను. సంవత్సరం నర క్రితం గుంటూరు జి జి హెచ్ ఎలా ఉందో ఇప్పుడు ఎలా ఉందో ఒక్కసారి వెళ్లి చూడండి. వెంటిలేటర్స్, ఏసీలు, సిటి స్కాన్లు ఇలా ఎన్నో సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాము. 534 ఉద్యోగాలు తీసుకువచ్చి ఎయిమ్స్ లో ప్రజలకు సిబ్బందిని వైద్యులను అందుబాటులోకి తీసుకొచ్చాం. విద్యార్థులకు తల్లికి వందనం, స్త్రీ శక్తి ద్వారా ఉచిత బస్సు, రైతులకు అన్నదాత సుఖీభవ ఇలా వరుసగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నది కూటమి ప్రభుత్వం. ఇలా అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని నాయకులను గమనించి ఎవరు నిజాయితీగా పనిచేస్తున్నారు అభివృద్ధి పరుస్తున్నారు మీరు (ప్రజలు) తెలుసుకోవాలి. మీరు ఎంత ఎక్కువ ఆదరణ అందిస్తే అంత ఎక్కువగా మేము పనిచేస్తామని స్పష్టం చేయగలుగుతున్నాను. ధూళిపాళ్ల కామెంట్స్ ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో 15 ఏళ్ల నాటి కల నెరవేరింది. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృషితో సహకారంతో ఈ నిర్మాణం చేపట్టుకోవడం గర్వకారణం గా ఉంది. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరిస్తున్న ఎర్రం రెడ్డి అనిల్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము పెదకాకానిలో 1300 మంది విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న 'తల్లికి వందనం' ద్వారా ఒక్కొకరికి రూ. 13,000 అందిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏపీ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు , పెదకాకాని జెడ్పిటిసి సభ్యురాలు గోళ్ల జ్యోతి , గ్రామ సర్పంచ్ గోళ్ల స్వరూప రాణి , ఎంపీటీసీ సభ్యులు బంగారు మరియమ్మ , మాతంగి నిర్మల , పెదకాకాని మండల టిడిపి అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, పొన్నూరు యార్డ్ వైస్ చైర్మన్ బాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భారత మహిళల జట్టు విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రత్యేక వీక్షణ ఏర్పాట్లు

**మాజీ మంత్రి ,ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచనమేరకు క్యాంపు కార్యాలయంలో మహిళలు ఫైనల్ మ్యాచ్ వీక్షించేలా భారీ ఎల్.ఈ.డీ స్క్రీన్ ఏర్పాటు చేసిన కూటమినేతలు.**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 02:**

చిలకలూరిపేట: మహిళల ప్రపంచ కప్ లో ఉత్తమ ప్రదర్శనతో భారత జట్టు ఫైనల్ కు చేరిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో పట్టణంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఫైనల్ మ్యాచ్ వీక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. దక్షిణాఫ్రికాతో జరిగే ఫైనల్ మ్యాచ్ ను వీక్షించడానికి భారీ ఎల్.ఈ.డీ స్క్రీన్ తో పాటు, సౌకర్యవంతమైన కుర్చీలు, తాగునీరు ఏర్పాటు చేయడం జరిగింది. భారతమాత వారసురాళ్లైన మన దేశపు ఆడపడుచులు తలుచుకుంటే సాధించలేనిదంటూ ఏమీ లేదు. వారి శక్తియుక్తులు.. ధైర్యసాహసాలు.. ఓర్పు..నేర్పులు దేశాన్ని ప్రగతిపథంలో నిలుపుతున్నాయనే చెప్పాలి.

**భారత మహిళల జట్టుకు విజయాభినందనలు...:** మన దేశ గౌరవాన్ని, కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పేలా భారత మహిళల క్రికెట్ జట్టు సభ్యులు చేస్తున్న పోరాటం, వారి పట్టుదల, ప్రతిభలకు హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. వారు తమ విజయయాత్రను ముగింపు దశకు చేర్చిన ఈ తరుణం ప్రతి భారతీయుడికి ఎంతో ప్రత్యేకం. ఫైనల్ మ్యాచ్ లో వారు దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించి దేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా మాజీమంత్రి ప్రత్తిపాటి, కూటమినేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా , పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ , ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి , కొండా వీరయ్య , నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షరాలు అనిత బాయి , పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి సుజాత , కౌన్సిలర్లు కనమర్లపూడి లక్ష్మీ తిరుమల , కంచర్ల కరుణా , నజీమా బేగం మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండాలి..ఎమ్మెల్యే నసీర్..



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 02.**

తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఆదివారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో టీడీపీ తొమ్మిదో వార్డు అధ్యక్షునిగా చిన్నంశెట్టి నరసింహనాయుడు ను ఎమ్మెల్యే నసీర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి నాయకులతో సమన్వయం చేసుకుంటూ పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద సంఖ్యలో చేపట్టినట్లు తెలిపారు. వీటిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి స్థానిక నాయకులు వారధిగా నిలవాలని చెప్పారు. వార్డుల్లో ఏ ప్రాంతంలో ఏ సమస్య వచ్చినా ప్రజల కంటే ముందుగా నాయకులే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో చెప్పింది చెప్పినట్లుగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిందని వెల్లడించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో గత పదేళ్లుగా ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రతి ప్రాంతాన్ని యుద్ధ ప్రాతిపదిగిన అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణాలను చేపట్టామని వెల్లడించారు. ఇవన్నీ ప్రతి గడపకూ చేరేలా పార్టీ కేడర్ పని చేయాలని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లవుల అశోక్, జాగర్లమూడి శ్రీనివాస్, తలారి సాయిరామ్, రియాజ్, బట్ట రాజా, జెస్వంత్, శ్రీను నాయక్, పగడాల గోపి, దాసరి చంద్రకాంత్, తాడిబోయిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరుణా సముద్రుడు.. రుద్రుడు - ఆధ్యాత్మిక ఉపన్యాసకులు ఎం వి ఎస్ శాస్త్రి

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 02**

రుద్రుడు కరుణా సముద్రుడని భాగవత ప్రచార సేవాసమితి అధ్యక్షులు మాజేటి వెంకట సుబ్బయ్య శాస్త్రి పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కొత్తపట్నం మండలం అల్లూరులోని శ్రీ భ్రమరాంబా సమేత మల్లీశ్వర స్వామి వారి ఆలయంలో ఏర్పాటైన కార్తీక మాస ప్రవచన సప్తాహ కార్యక్రమంలో ఎం వి ఎస్ శాస్త్రి పాల్గొని శివ భక్తుల గాథలు అనే అంశం పై ప్రసంగించారు. చిరుతొండ నంబి, అవ్వయ్యార్, గొడగూచి, మార్కండేయుడు వంటి భక్తులు పరమేశ్వరుని భక్తితో నిష్ఠతో ఆరాధించి తరించారని శివ నామం అత్యంత శుభకరమని శాస్త్రి వివరించారు. టిటిడి హిందూ ధర్మ ప్రచార పరి అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ.. విశ్వ కళా భారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ. కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మల్లీశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు జెట్టి పట్టాభి రామిరెడ్డి, గౌరీకుమారి.. జెట్టి హరిశ్చంద్రారెడ్డి, శ్రీమతి రమాదేవి తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించడం తోపాటు ఎం వి ఎస్ శాస్త్రిని ఘనంగా సత్కరించారు. శివ సహస్రనామ పారాయణ.. విష్ణు సహస్రనామ పారాయణ భజన సంకీర్తనల ఆలాపన కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.




ఆలయ ధర్మకర్తలు భక్తులకు తీర్థప్రసాదాలను అంద చేశారు. కార్తీకమాస ప్రత్యేక ప్రవచన కార్యక్రమాలలో భాగంగా సోమ వారం సాయంత్రం ఏడు గంటలకు అడుగడుగున గుడి ఉంది అనే అంశంపై ఎం వి ఎస్ శాస్త్రిచే ప్రసంగ కార్యక్రమం జరుగుతుందని , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు కోరారు.

# కనిగిరి నియోజకవర్గం టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులుగా పందిటి హరీష్

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, నవంబర్ 2**



కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులుగా పామూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు పందిటి హరీష్ నియమితులయ్యారు. పందిటి హరీష్ పామూరు మండలంలో తెలుగుదేశం పార్టీలో ఎంతో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. 2024లో జరిగిన ఎన్నికల్లో శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి విజయం కోసం ఎంతగానో శ్రమించారు. వాణిజ్య విభాగం అధ్యక్షులుగా తనకు అవకాశం కల్పించిన శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# రాక పోకలు పునరుద్దణ







**అర్ధవీడు, పెన్ పవర్, నవంబర్ 2**

అర్ధవీడు మండలం కాకర్ల పంచాయతీలో వెలుగొండ ప్రాజెక్టు గ్యాప్ లోపల వాగు ఉధృతుని పరిశీలించిన మండల టిడిపి పార్టీ నాయకులు ఆంజనేయులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన మోంతా తుఫాను వల్ల వచ్చినటు వంటి వాగు నీరు డ్యాము లోపల నిలవడం వల్ల బొమ్మిలింగం లోయ గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. స్థానిక గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేసి మార్గాన్ని ఏర్పాటు చేసి రాకపోకలు ఇబ్బందులు లేకుండా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలను పాటించి నియోజకవర్గంలో ఎక్కడ తుఫాను వల్ల ఇబ్బంది కలిగిందో అక్కడ శేఖర్ రెడ్డి అన్న పర్యవేక్షించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకర్ల మాజీ సర్పంచి కోటపాటి వెంకటేశ్వర్ రెడ్డి , కాకర్ల ఉపసర్పంచి రాజశేఖర్ , ఏరువ కృష్ణారెడ్డి, ట్రాక్టర్ ఏరో కృష్ణారెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ముత్యపు ధనరాజ్, టిడిపి నాయకులు కోనింగి శ్రీనివాసులు, ఆస్పలి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చల్లారెడ్డిపాలెంలో పశుపోషకులకు ఉచిత పోషక దాన పంపిణీ

**వేటపాలెం,పెన్ పవర్, నవంబర్ 02**

వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో తుఫాను కారణంగా నష్టపోయిన పశుపోషకులకు ఉచిత పోషక దాన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు కీర్తి పూర్ణచంద్రరావు పాల్గొని రైతులకు స్వయంగా పోషక దాన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుపోషకుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, భవిష్యత్తులో కూడా రైతులు, పశు పోషకుల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## చీరాల బీచ్‌లకు భక్తులు, పర్యాటకులు రాకూడదు: డీఎస్పీ హెచ్చరిక



**చీరాల,పెన్ పవర్, నవంబర్ 02**

మొంథా తుఫాను ప్రభావంతో చీరాల నియోజకవర్గంలోని సముద్ర తీరం విస్తృతంగా కోతకు గురైంది. ఈ నేపథ్యంలో బీచ్‌లను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు చీరాల డీఎస్పీ మోయిన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీక సోమవారం సందర్భంగా సముద్ర స్నానాల నిమిత్తం భక్తులు బీచ్‌లకు రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే పర్యాటకులు కూడా ఈ విషయాన్ని గమనించి బీచ్ ప్రాంతాలకు వెళ్లరాదని సూచించారు. సముద్ర తీరం వద్ద పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చిన తర్వాత మాత్రమే భక్తులు, పర్యాటకులను బీచ్‌లలోకి అనుమతిస్తామని డీఎస్పీ మోయిన్ తెలిపారు.

## మొంథా తుఫాను ప్రభావిత ప్రాతంల్లో డ్రోన్ సర్వే



**చిన్నగంజాం, పెన్ పవర్, నవంబర్ 01**

మొంథా తుఫాను రైతులను నట్టేట ముంచిన నేపథ్యంలో మండలంలో చిన్నగంజాం మరియు పెదగంజాం ఏరియాలో నీట మునిగిన వరి పంటను,రొంపేరు మరియు కొమ్మమూరు కాలవ ప్రవాహం స్థితిగతులను మండల స్పెషల్ ఆఫీస్ ప్రశాంత్, తహసీల్దార్ జె ప్రభాకారావు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ చంద్ర శేఖర్ మరియు మండల సర్వేయర్ లోకేష్ ఆధ్వర్యంలో ఆదివారం డ్రోన్ ద్వారా సర్వే నిర్వహించారు. ఇ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీస్ ప్రశాంత్, తహసీల్దార్ జె. ప్రభాకారావు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ చంద్ర శేఖర్ మరియు మండల సర్వేయర్ లోకేష్ లు పాల్గొన్నారు.

## డయల్ యువర్ కమిషనర్

### - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### - కమిషనర్ పులి శ్రీనివాసులు..



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 02**

గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారార్థం ఈ నెల 3వ తేదీ సోమవారం ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్‌లో డయల్ యువర్ కమిషనర్" (ఫోన్: 0863-2224202) కార్యక్రమం నిర్వహించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. తదుపరి, మధ్యాహ్నం 1:00 గంట వరకు కౌన్సిల్ సమావేశ మందిరంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

# బహిరంగ మద్యపానం చేసినా, రాత్రివేళల్లో అనవసరంగా రోడ్లపై తిరిగినా చర్యలు తీసుకుంటాము..ఎస్పీ వకుల్ జిందల్..





**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 02**

శాంతి భద్రతల పరిరక్షణలో బాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిన్న (01.11.2025) రాత్రి గుంటూరు జిల్లా వ్యాప్తంగా బహిరంగ మద్యపానం (ఓపెన్ డ్రింకింగ్) మరియు రాత్రి వేళల్లో అనవసర సంచారం(ఉన్నాసెస్సరీ మూవ్మెంట్ నైట్స్) కట్టడి చేయడమే లక్ష్యంగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో జప్రత్యేక డ్రైవ్(స్పెషల్ డ్రైవ్) నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా రాత్రి వేళల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ, రోడ్లపై అనవసరంగా తిరుగుతూ ప్రజా రక్షణకు, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న వ్యక్తులను పోలీస్ వారు అదుపులోకి తీసుకుని చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.

**కేసుల నమోదు వివరాలు :** టౌన్ న్యూసెన్స్ యాక్ట్ (టౌన్ న్యూసాన్స్ యాక్ట్)" ప్రకారం అనవసరంగా రోడ్లపై తిరుగుతున్న మొత్తం 301 మందిపై 301 కేసులు.

బహిరంగ మద్యపానం (ఓపెన్ డ్రింకింగ్)" చేస్తున్న మొత్తం 212 మందిపై 176 కేసులు. ఈ డ్రైవ్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం : "రాత్రి వేళల్లో చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం ద్వారా ప్రజల శాంతి భద్రతను కాపాడడం" అని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

**జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, మాట్లాడుతూ...:** మద్యం సేవించి రాత్రి వేళల్లో రోడ్లపై తిరగడం వలన గొడవలు, అల్లర్లు, దొంగతనాలు వంటి ఘటనలు సంభవిస్తున్నాయని, వీటి వలన ప్రజల స్వేచ్ఛకు, వారి రక్షణకు భాగం వాటిల్లుతుందని మా దృష్టికి రావడం జరిగింది. గుంటూరు జిల్లాలో ప్రజల శాంతికి భంగం కలిగించడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగే విధంగా ప్రవర్తించడం చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. ప్రజల శాంతి భద్రతలకు అత్యధిక ప్రాముఖ్యత ఇస్తూ, వారు ఏ సమయంలో నైనా (రాత్రి సమయాల్లో) తమ పనులు చేసుకునే విధంగా స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించడమే మా విధి. దీనిలో బాగంగా చట్ట ప్రకారం తీసుకోవలసిన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. కావున ఎవరూ కూడా బహిరంగంగా మద్యం సేవించడం, తద్వారా సమస్యలు సృష్టించడం చేయరాదు. అదే విధంగా అనవసరంగా రాత్రి సమయాల్లో రోడ్లలో తిరగరాదు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై 'టౌన్ న్యూసాన్స్ యాక్ట్ ' కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం." నేరాల నియంత్రణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా రాత్రి గస్తీ బృందాలను మరింత బలోపేతం చేసి, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి వేళల్లో సంచరిస్తున్న అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి, సాంకేతిక పరికరాలను ఉపయోగించి అప్పటికప్పుడే వారి వేలిముద్రలను పరిశీలించి అనుమానంగా ఉంటే పోలీస్ స్టేషన్ కి తరలించి, తదుపరి విచారణలు చేపడుతున్నాం. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్స్, హిస్టరీ సీట్లు కలిగిన వారు, పాత కేసుల్లోనీ నేరస్తులు ఏవైనా సంఘటనల్లో పాల్గొంటే, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నాం.

**ప్రజలకు గమనిక :** రాత్రి వేళల్లో అవసరం ఉంటేనే బయటకు రావాలని, అదే విధంగా మీ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్నవారు గానీ, ప్రజా శాంతికి భంగం కలిగించే వారు గానీ కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 నంబర్‌కి సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లా పోలీస్ వారు ఎల్లప్పుడూ ప్రజల భద్రత మరియు రక్షణ కోసం అప్రమత్తంగా ఉండి, ప్రజల స్వేచ్ఛను కాపాడే విధంగా రాత్రి గస్తీలను మరింత పటిష్టంగా కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు.

# చీరాల టీడీపీ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం

### ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ






**చీరాల, పెన్ పవర్ , నవంబర్ 02**

చీరాల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యాలయ ప్రాంగణం పసుపు పటాకాలతో కళకళలాడింది. సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ, ఇటీవల చీరాల నియోజకవర్గాన్ని ప్రభావితం చేసిన మొంథా తుఫాన్ సమయంలో ప్రభుత్వం -పార్టీ కేడర్ సమన్వయంతో తక్షణమే సహాయక చర్యలు చేపట్టడం వల్ల భారీ నష్టాన్ని నివారించగలిగామని తెలిపారు. "ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా చర్యలు ప్రారంభించాం. అందుకే మంచి ఫలితాలు సాధ్యమయ్యాయి. మా బృందం కృషిని గుర్తించి సీఎం స్వయంగా అవార్డు అందించడం పార్టీకి గర్వకారణం," అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆ గుర్తింపు వెనుక ఉన్న కృషి మొత్తం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ శాఖల అధికారులదేనని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తుఫాన్ ప్రభావిత గ్రామాలు, పట్టణాల్లో నష్టాన్ని అంచనా వేసి వెంటనే సహాయక చర్యలు ప్రారంభించామని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, కాళహస్తి బోర్డు సభ్యురాలు రజనీ, వేటపాలెం-చీరాల మండలాధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, పీఎసీసీ చైర్మన్లు, పట్టణ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. సమావేశంతో టీడీపీ కార్యాలయం ఉత్సాహ వాతావరణంలో మార్మోగింది.



## భారత మహిళల జట్టు విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రత్యేక వీక్షణ ఏర్పాట్లు

**మాజీ మంత్రి ,ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచనమేరకు క్యాంపు కార్యాలయంలో మహిళలు ఫైనల్ మ్యాచ్ వీక్షించేలా భారీ ఎల్.ఈ.డీ స్క్రీన్ ఏర్పాటు చేసిన కూటమినేతలు.**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 02:**

చిలకలూరిపేట: మహిళల ప్రపంచ కప్ లో ఉత్తమ ప్రదర్శనతో భారత జట్టు ఫైనల్ కు చేరిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో పట్టణంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఫైనల్ మ్యాచ్ వీక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. దక్షిణాఫ్రికాతో జరిగే ఫైనల్ మ్యాచ్ ను వీక్షించడానికి భారీ ఎల్.ఈ.డీ స్క్రీన్ తో పాటు, సౌకర్యవంతమైన కుర్చీలు, తాగునీరు ఏర్పాటు చేయడం జరిగింది. భారతమాత వారసురాళ్లైన మన దేశపు ఆడపడుచులు తలుచుకుంటే సాధించలేనిదంటూ ఏమీ లేదు. వారి శక్తియుక్తులు.. ధైర్యసాహసాలు.. ఓర్పు..నేర్పులు దేశాన్ని ప్రగతిపథంలో నిలుపుతున్నాయనే చెప్పాలి.

**భారత మహిళల జట్టుకు విజయాభినందనలు...**

మన దేశ గౌరవాన్ని, కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పేలా భారత మహిళల క్రికెట్ జట్టు సభ్యులు చేస్తున్న పోరాటం, వారి పట్టుదల, ప్రతిభలకు హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. వారు తమ విజయయాత్రను ముగింపు దశకు చేర్చిన ఈ తరుణం ప్రతి భారతీయుడికి ఎంతో ప్రత్యేకం. ఫైనల్ మ్యాచ్ లో వారు దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించి దేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా మాజీమంత్రి ప్రత్తిపాటి, కూటమినేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా , పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ , ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి , కొండా వీరయ్య , నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షరాలు అనిత బాయి , పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి సుజాత , కౌన్సిలర్లు కనమర్లపూడి లక్ష్మీ తిరుమల , కంచర్ల కరుణా , నజీమా బేగం మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా సాగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 2**

రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీకరణ చేయుటకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా కొమరోలు మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. 2019 -2024 మధ్యకాలంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉచితంగా మెడికల్ సీట్లు కల్పించాలని, పేద మధ్యతరగతి ప్రజలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించాలనే ఆశయంతో జిల్లాలలో 17 మెడికల్ కాలేజ్ లను మంజూరు చేయించుకొని వాటి నిర్మాణాలను చేపట్టింది. అయితే 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం చేపట్టిన 17 నూతన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయుటకు సిద్ధపడిందని వైసీపీ నేతలు పేర్కొన్నారు .మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయడం వలన విద్యార్థులకు ఉచితంగా మెడికల్ సీట్లు లభించే అవకాశాలు ఉండవని ,కేవలం ధనవంతుల పిల్లలు మాత్రమే మెడికల్ సీట్లను కొనుగోలు చేసి చదువుకోవలసిన పరిస్థితులు ఏర్పడగలవని వారు తెలిపారు. అంతేకాక పేద మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ద్వారా ఉచిత వైద్యం లభించే అవకాశాలు లేకుండా పోగలవని వైసీపీ నేతలు చెబుతున్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయటాన్ని నిరసిస్తూ రాష్ట్ర వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి



నాయకత్వంలోని వైసిపి నిరసన కార్యక్రమాలు, ఉద్యమాల బాట పట్టింది. అందులో భాగంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాలను సేకరించి రాష్ట్ర గవర్నర్ కు సమర్పించాలనే ఆశయంతో కార్యక్రమాన్ని చేపట్టారు .కాగా గిద్దలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి ఆదేశాల మేరకు కొమరోలు మండల జడ్పిటిసి సభ్యులు సారే వెంకటనాయుడు, వైసీపీ మండల కన్వీనర్ మేరీగా రవికుమార్, మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి, ఆధ్వర్యంలో కొమరోలు మండలంలోగ్రామ గ్రామాన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. కోటి సంతకాల సేకరణకు అవసరమైన పుస్తకాలను మండల వైసీపీ నేతలు గ్రామస్థాయి నేతలకు పంపిణీ చేశారు .ఒక్కొక్క పుస్తకంలో 200 మందితో సంతకాల సేకరణ చేసే సౌకర్యం ఏర్పాటు చేశారు. మండల వైసీపీ నేతలు నుంచి పుస్తకాలు పొందిన మండల గ్రామస్థాయి నేతలు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఆ కార్యక్రమాలను మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి,,ఎంపీటీసీ సభ్యులు ఎస్ఎం సుభాని ,ఎన్ తిరుపతి రాజు ,జె వెంకటరమణ ,సారే సుజాత, జేఏసీ కన్వీనర్ వీరం రెడ్డి మోహన్ రెడ్డి ,వైసీపీ జిల్లా ప్రచార కమిటీ విభాగం ప్రధాన కార్యదర్శి చెదుల్ల వెంకటరమణారెడ్డి, జిల్లా వైసీపీ బీసీ సెల్ విభాగ ప్రధాన కార్యదర్శి సారే జనార్ధన్ నాయుడు, జిల్లా వైసీపీ అంగన్వాడి విభాగం ప్రధాన కార్యదర్శి బంగారు రత్నాలు , జిల్లా డాక్టర్ల విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గోల్కొండ అబ్దుల్ సుభాన్, గిద్దలూరు నియోజకవర్గ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం అధ్యక్షులు బంగారు విస్వరూపం, వైసీపీ సర్పంచులు, మండల స్థాయి నేతలు పర్యవేక్షిస్తున్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలలో ముఖ్యంగా యువతి యువకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలకు మద్దతు ప్రకటిస్తూ ,ఆయనకు పూర్తిస్థాయిలో సంఘీభావం ప్రకటిస్తున్నారని మండల వైసీపీ నేతలు తెలిపారు.

# కడప రాజు పల్లె గ్రామంలో కోటి సంతకాల సేకరణ





**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 2**

కూటమి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని మండల బూత్ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి డిమాండ్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని శనివారం కడప రాజు పల్లె గ్రామంలో ఈ సందర్భంగా గ్రామంలోవైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా దోర్నాల మండలం,కడపరాజుపల్లె లో గడప గడప కి వెళ్లి సంతకాలు సేకరణ చేపట్టారు ఈ కార్యక్రమంలో గుంటూరు గాలి రెడ్డి వి.శ్రీనివాసరెడ్డి గుంటూరు ఆంజనేయులు రెడ్డి అంజయ్య. తాతిరెడ్డి వెంకట్ రెడ్డి. వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలవిహార్‌లో శిక్షణా తరగతులు



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 02**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, చిన్మయ మిషన్ సంయుక్తంగా శ్రీగిరి గో క్షేత్ర భవనంలో గత మూడు నెలలుగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న బాల విహార్ శిక్షణా తరగతులు విద్యార్థుల మేధస్సుకు మరింత పదును పెట్టేలా సాగుతూ వారిని ప్రజ్ఞానిధులుగా తీర్చిదిద్దేందుకు దోహదం చేస్తున్నాయి. మాతృ భాష తెలుగులో చక్కగా మాట్లాడుతూ కథలను చెబుతూ... అంత్యాక్షరి పోటీలో ఉత్సాహంతో పాల్గొంటూ భగవద్గీత శ్లోకాలను అప్పగిస్తూ.. బొమ్మల రామాయణం పుస్తకంలోని బొమ్మలకు రంగులు అద్దుతూ రేపటి తరం ఆశాజ్యోతులమని వారు నిరూపిస్తున్నారు. విద్యార్థులలో నిబిడీకృతమై ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తీసే విధంగా శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకులు.. చిన్మయ మిషన్ ప్రతినిధులు చేస్తున్న కృషిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు. ఆదివారం శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవనంలో జరిగిన శిక్షణా తరగతులకు నెల్లూరు చిన్మయ మిషన్ కు చెందిన పవిత్ర చైతన్య ఆధ్వర్యం వహించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి.. ధర్మకర్తల మండలి ప్రతినిధులు పర్యవేక్షించారు.

# పారిశుద్ధ్య సమస్యలపై అలసత్వం వహించవద్దు

*మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్*



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, నవంబర్ 2**

పారిశుద్ధ్య సమస్యలపై మున్సిపల్, సచివాలయ సిబ్బంది అలసత్వం వహించవద్దని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ సూచించారు. పట్టణంలోని శివనగర్ కాలనీలో ఆదివారం మున్సిపల్ చైర్మన్ గఫార్ పర్యటించారు. ఈసందర్భంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ కాలువలను, ఖాళీ ప్రదేశాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. డ్రైనేజీ కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ప్రజలు డ్రైనేజీ సమస్యలపై ఎప్పుడు ఫిర్యాదు చేసిన తక్షణం సిబ్బంది స్పందించాలని మున్సిపల్ చైర్మన్ ఆదేశించారు. అదేవిధంగా కాలనీలో పెరిగిపోయిన పిచ్చి మొక్కలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు షరీఫ్, అంజమ్మ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కుట్రతోనే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ



**లింగసముద్రం పెన్ పవర్, నవంబర్ 2:**

పేద ప్రజలకు వైద్యం, పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయా లనే కుటిలనీతితో కూటమి ప్రభుత్వం పీపీపీ విధానాన్ని తెరపైకి తీసుకొచ్చిందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నోటి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. మండలంలోని వీఆర్ కోట గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఎంతో ముందు చూపుతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను దగ్గర చేసి ప్రజలకు గ్రామ స్థాయిలోనే మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రయత్నం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, సర్పంచ్ సవలం కొండమ్మ, ఉప సర్పంచ్ సోమేపల్లి మల్లికార్జున, ఎంపీటీసీ వంకాయలపాటి సుబ్బమ్మ, యువజన విభాగం అధ్యక్షులు వంకాయలపాటి వెంకటేశ్వర్లు, వంకాయలపాటి మాలకొండయ్య, బాబులు, వంకాయలపాటి శ్రీనివాసులు, చిమిలి వెంకటేశ్వర్లు, వేణు, వంకాయలపాటి నరసింహారావు, చెరుకూరి బ్రహ్మయ్య, ఆనంద్, హజరత్ చినమాల కొండయ్య, కొణిదెల మాల్యాద్రి, కరణం కృష్ణయ్య, అన్న బోయిన పల్లె మాజీ సర్పంచ్ చీమల శ్రీనివాసులు, ఎంతోటి మాల్యాద్రి, ఒంటెల శ్రీనివాసులు, డబ్బుకొట్టు కాలేష్, కల్లగుంట ప్రసాద్, దొరబాబు, నిమ్మకాయల కోటేశ్వరరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మద్దెల మణికంఠను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 2**

పట్టణంలోని సింహాద్రి నగర్ లో విశ్రాంత ఎంపీడీవో మద్దెల వెంకటేశ్వర్లు కుమారుడు మణికంఠ వివాహం ఇటీవల జరగగాఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మద్దెల వెంకటేశ్వరరావు ఇంటికి వెళ్లి పెండ్లి కుమారుడు మణికంఠను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి, అల్లం వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# చిలకచర్ల గూడెంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేటికరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ ప్రజా ఉద్యమం





**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 2**

యర్రగొండపాలెం శాసనసభ్యులు ఆదేశాల మేరకు ఆదివారం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా దోర్నాల మండలం, చిలకచర్ల గూడెం లో గడప గడప కి వెళ్లి సంతకాల సేకరణ చేపట్టారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం విశిష్టత

## భక్తి వెలుగులతో దేవాలయాలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 2**

పవిత్రమైన కార్తీక మాసంలో సోమవారం రోజున చేసే దీపారాధన విశేషమైన ఫలితాలను ప్రసాదిస్తుందని పురాణంలో కార్తీక మాసం శివరాధనకు అత్యంత శ్రేష్టమైనదిగా తెలియపరిచారు హిందూ సంప్రదాయంలో అత్యంత పావనమైన కాలంగా భావించే కార్తీకమాసం ప్రారంభమవడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకూ భక్తి వాతావరణంలో కార్తీక సోమవారాల్లో మండలంలోని భైరవకోన, శ్రీ నారాయణస్వామి దేవస్థానం, కామాక్షి సమేత చంద్రమౌళీశ్వర స్వామి వివిధ దేవాలయాలకు భక్తిశ్రద్ధలతో భక్తులు ఉదయం సూర్యోదయానికి ముందే స్నానమాచరించి దీపారాధన చేసే భక్తులు స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో వస్తారు ఆలయాలు దీపాల కాంతులతో నిండిపోయి భక్తి రసమయ వాతావరణం లో నిర్వహిస్తారు . ముఖ్యంగా సోమవారం రోజున శివుడికి ఇష్టమైన అభిషేకాలు, దీపరాధన చేయడం వల్ల పాప పరిమళం తొలగి జీవితంలో సౌఖ్యం ఆరోగ్యం కలుగుతాయని, కుటుంబంలో శాంతి ఐశ్వర్యం నెలకొని పితృదేవతలు సంతృప్తి చెందుతారని నమ్మకం, ఈరోజు పంచ దీపాలు వెలిగించడం నెయ్యి లేదా నువ్వుల నూనె దీపముతో శివలింగానికి నైవేద్యం అర్పించడం అత్యంత పుణ్యప్రదమని చెబుతున్నారు విష్ణుమూర్తి, శివశంకరుల సన్నిధుల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హరినామసంకీర్తనలతో భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు పురాణాలలో కార్తీకమాసం మహత్యం అపారం అని వర్ణించబడింది. ఈ మాసంలో ఒక దీపం వెలిగించినా కోటి యజ్ఞఫలానికీ సమానమని శాస్త్రోక్తి. ప్రతి రోజు సాయంత్రం దీపదానం చేయడం, శివాలయ దర్శనం, తులసీదళం సమర్పణ, హరినామస్మరణతో భక్తులు పుణ్యఫలాన్ని పొందుతారని చెబుతారు.కార్తీకమాసంలో శివకేశవుల ఆరాధనకు సమాన ప్రాముఖ్యత ఉంది. ఏకభుక్త వ్రతం, వనసమారాధన, గంగాస్నానం వంటి ఆచారాలు ఆధ్యాత్మిక శుద్ధిని ప్రసాదిస్తాయని విశ్వాసం. కార్తీకపౌర్ణమి నాడు దీపమాలికలు వెలిగించడం పాపక్షయాన్ని, సర్వసంపదను ప్రసాదిస్తుంది. కార్తీక మాసం విశిష్టత ఎంతో ప్రాధాన్యత ఉన్నదని మన పూర్వీకులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించే వాళ్ళని , అనేక దేవస్థానాలలో కార్తీక మాసం వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com



# ఎల్వీఎం3-ఎం5 రాకెట్ ప్రయోగం విజయవంతం...

## విజయవంతంగా కక్ష్యలోకి సీఎంఎస్-03' ఉపగ్రహం

**సూళ్లూరుపేట, పెన్ పవర్, నవంబర్ 2**

అంతర్జాతీయ స్థాయిలో అంతరిక్ష ప్రయోగాల్లో మరోసారి భారత కీర్తి పతాకాన్ని రెప రెప లాడించిన ఇస్రో భారత నావి కి అండగా ఉండనున్న ఈ ప్రయోగం భారత సమాచార వ్యవస్థ మెరుగుపడటంతో పాటు సముద్ర వాతావరణ పరిస్థితులను తెలుసుకునే వెసులుబాటు సాగర జలాల్లో మోహరించిన మన యుద్ధనౌకలు,జలాంతర్గాములు, భూ నియంత్రణ కేంద్రాలతో భద్రమైన కమ్యూనికేషన్లు సాగించేందుకు ఉపయోగపడనున్న ఈ ఉపగ్రహం దీన్ని జీశాట్-7ఆర్ అని కూడా పిలుస్తారు. 2013 నుంచి సేవలు అందిస్తున్న జీశాట్-7 స్థానంలో దీన్ని ప్రయోగించారు.భారత అంతరిక్ష పరిశోధన సంస్థ కీలక రాకెట్ ప్రయోగం చేపట్టింది. 'సీఎంఎస్-03' ఉపగ్రహంతో కూడిన 'ఎల్వీఎం3-ఎం5 వాహక నౌక శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్లోని రెండో ప్రయోగ వేదిక నుంచి దీన్ని ప్రయోగించారు. ఈ ఉపగ్రహం బరువు 4,410 కిలోలు. దీన్ని జియో సింక్రోనస్ ట్రాన్స్ఫర్ ఆర్బిట్ (జీటీవో)లోకి ప్రవేశపెట్టనున్నారు. భారత భూభాగం నుంచి ఈ కక్ష్యలోకి ప్రయోగించిన శాటిలైట్లన్నింటిలోకీ ఇదే అత్యంత బరువైనది. సీఎంఎస్-03 ఉపగ్రహం ద్వారా సమాచార వ్యవస్థ మెరుగుపడటంతో పాటు సముద్ర వాతావరణ పరిస్థితులను తెలుసుకునే వెసులుబాటు కలగనుంది. ప్రధానంగా భారత నౌకాదళం కోసం దీన్ని రూపొందించారు. సాగర జలాల్లో మోహరించిన మన యుద్ధనౌకలు, జలాంతర్గాములు, భూ నియంత్రణ కేంద్రాలతో భద్రమైన కమ్యూనికేషన్లు సాగించేందుకు ఈ శాటిలైట్ తోడ్పాటు అందిస్తుంది. దీన్ని జీశాట్-7ఆర్ అని కూడా పిలుస్తారు. 2013 నుంచి సేవలు అందిస్తున్న జీశాట్-7 స్థానంలో దీన్ని ప్రయోగించారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# మేనకూరులో కోటి సంతకాల సేకరణ చేపట్టిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట, పెన్ పవర్, నవంబర్ 2**

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నాయుడుపేట మండలంలోని మేనకూరు పంచాయతీ లోని వద్దిగుంట కండ్రిగ గ్రామంలో వైసీపీ నేత,విజయ డైరీ డైరెక్టర్ కట్టా భవాని శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో నిర్వహించారు.తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు చేస్తున్న కుట్రలను కోటి సంతకాలు పూర్తి చేయడం ద్వారా అడ్డుకుంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఆదివారం ఆయన స్థానిక వైసీపీ నాయకులతో కలిసి వద్దిగుంటకండ్రిగ గ్రామం లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,విజయ డైరీ డైరెక్టర్ కట్టా భవాని శంకర్ రెడ్డి,నాయుడుపేట మండల వైసీపీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,వైసీపీ పట్టణ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి,నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, నియోజకవర్గ వైసీపీ మహిళా అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ,వైసీపీ నాయకులు మధుసూదన్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మేనకూరులో కోటి సంతకాల సేకరణ చేపట్టిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య








**నాయుడుపేట, పెన్ పవర్, నవంబర్ 2**

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నాయుడుపేట మండలంలోని మేనకూరు పంచాయతీలోని వద్దిగుంట కండ్రిగ గ్రామంలో వైసీపీ నేత,విజయ డైరీ డైరెక్టర్ కట్టా భవాని శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో నిర్వహించారు.తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు చేస్తున్న కుట్రలను కోటి సంతకాలు పూర్తి చేయడం ద్వారా అడ్డుకుంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఆదివారం ఆయన స్థానిక వైసీపీ నాయకులతో కలిసి వద్దిగుంటకండ్రిగ గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,విజయ డైరీ డైరెక్టర్ కట్టా భవాని శంకర్ రెడ్డి,నాయుడుపేట మండల వైసీపీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,వైసీపీ పట్టణ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి,నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, నియోజకవర్గ వైసీపీ మహిళా అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ,వైసీపీ నాయకులు మధుసూదన్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అంచనాలు,నివేదికలు, హడావుడే తప్ప ఆదుకునే నాథుడు ఎవరు అంటున్న పెయింజల్ తుఫాన్ బాధితులు...

**సూళ్లూరుపేట, పెన్ పవర్, నవంబర్ 2**

ప్రతి సంవత్సరం తుఫాను రావడం సహజం తుపానులకు పంట నష్టపోతే వెంటనే ఆదుకుంటే బాధ్యతలకు ఉపయోగకరంగా ఉంటుంది. నష్టపోయిన పంట సీజన్ దాటి పోయినప్పటికీ పరిహారం ఇవ్వకపోతే రైతు మరింత కుంగిపోతాడు. ఇవాళ ముంథా తుఫాన్ ప్రభావంతో ఆహార పంటలు, వాణిజ్య పంటలు, ఉద్యాన పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రపంచంలోనే ఈ ఇతర దేశాల్లో లేని తరహాలో అద్భుత టెక్నాలజీ సహాయంతో తొలిసారి ముంథా తుపాన్ని ఎదుర్కొని చాలా వరకు నష్ట నివారణ చేయగలిగామని ముఖ్యమంత్రి చెపుతున్నారు. సంతోషమే ఇవాళ అధికారులు, ప్రజాప్రతినిధులు హడావుడి చేయడం, నివేదికల సిద్ధం చేయడం,అంచనాలు తయారు చేయడం ఆ తర్వాత చేతులు దులుపు వేసుకోవడం పరిపాటిగా మారింది. అనేందుకు గత సంవత్సరం పై పెయింజల్ తుఫాన్ లో పంట నష్టపోయిన రైతుల్ని నష్టపరిహారానికిఎంపిక చేశారు. వారిలో అనేకమంది బీమా పథకాలు కూడా చెల్లించి ఉన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన బీమా వాటా ఇవ్వకపోవడంతో రైతులకు పరిహారం అందడం లేదు. పంట నష్టపోయిన రైతులు అనేకసార్లు వ్యవసాయ అధికారులని, కలెక్టర్ ని, రాష్ట్ర మంత్రిని కలసిన వారికి ఎప్పటికీ పరిహారం చెల్లించలేదు. వారు ఇంకా అధికారులు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగలేమంటూ తడ మండలంలోని గ్రంధ గుంట, సూళ్లూరుపేట లోని నూకల పాలెం, పొన్నం బట్టు తదితర గ్రామాల రైతులు లేఖలు రాసి తమను ఆదుకోవాలంటూ కోరి ఉన్నారు. అయినప్పటికీ అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ స్పందించలేదు. కనీసం ఏ రాజకీయ పార్టీ కూడా నిధులు రాలేదు అని నిలదీయలేదు. అయితే భారతీయ కిసాన్ సంఘ్ మాత్రం రైతులకు అండగా నిలబడి పోరాడుతుంది. అయితే ఇవాళ ముంథా తుఫాన్ వచ్చి పంట నష్టపోయిన రైతులు ప్రభుత్వం ఈ నాలుగు రోజులు మాత్రం హడావుడి అంచనాలు నివేదికలు తప్ప ఎవరిని ఎప్పటికీ ఆదుకుంటారో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం అధికారులు విపత్తు సంభవించినప్పుడు వెంటనే పరిహారాన్ని బాధ్యతలు అందజేస్తే వారి ఇబ్బందుల నుండి గట్టెకుతారు. సంతోషపడతారు. కాబట్టి ఇకనైనా పెయింజల్ తుఫాన్ బాధితులకి వెంటనే నష్టపరిహారం జమ చేసి ముంథా తుఫాన్ బాధితులను కూడా తత్వరమే పరిహారం అందించి ఆదుకోవాలని కోరుచున్నాము. మరి ప్రభుత్వం, అధికారులు ఏ విధంగా ఆదుకుంటారో వేచి చూద్దాం..?

### గోచి. చంద్రశేఖర్ మాజీ సర్పంచ్
(నూకల పాలెం)
పెయింజల్ తుపాన్ బాధితుడు



మా నూకలపాలెం గ్రామంలో గత సంవత్సరం పెయింజల్ తుఫాన్ కి ఇసుక మేటలు పడి నష్టపోయాము. ఇంతవరకు పరిహారము అందలేదు. నష్టపోయిన మేము అందరం నిరుపేద దళితులము ఇవాళ మంతా తుఫాను కారణంగా వరి నారులు నీటిలో మునిగి ఉన్నాయి. ప్రభుత్వం నివేదికలతో సరిపెట్టకుండా గత పెయింజల్ పరిహారాన్ని చెల్లిస్తూ నీ తుఫానులో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని భావిస్తున్నాము. అప్పుడే ఈ ప్రభుత్వం మీద నమ్మకం పెరుగుతుంది.

### బత్తల. బాలయ్య
( తడ మండలం గ్రద్ధ గుంట )ఆయకట్టు ప్రెసిడెంట్..
పెయింజల్ తుఫాన్ బాధితుడు..



నేను సన్నకారు రైతుని గత పెయింజల్ తుఫాన్ లో పంట నష్టపోయాను ప్రభుత్వం పరిహారానికి ఎంపిక చేసిన ఏడాదైనా ఇంతవరకు మా ఖాతాలలో నిధులు జమ చేయలేదు. మా గ్రామంలో 182 మంది రైతులము నష్టపోయాము. ప్రధానమంత్రి పసల భీమా యోజన ఇన్సూరెన్స్ కూడా చేసి ఉన్నాము. పలుసార్లు అధికారులకు మొరపెట్టుకున్న అధికారులు చుట్టూ తిరగలేక కలెక్టర్ కి లేఖలు రాసిన స్పందన లేదు. ఇప్పుడు కూడా ఎల్లిది పైర్లు వేసి వర్షంలో ఉంది, ఉన్నాయి. అయితే అధికారులు పళ్ళు అధికారులు పలు అనేకసాకులు చెప్పి నష్టపరిహారం ఇవ్వరు ఇది గత అనుభవాల దృష్టిలో చెపుతున్నాను. మరి ఇప్పుడేనా ఆదుకుంటారో చూద్దాం..

### తేరి. రమణయ్య
(మన్నారు పోలూరు)
పెయింజల్ తుపాన్ బాధితుడు..



గత ఎడాది డిసెంబర్‌లో పెయింజల్ తుపాన్ కారణంగా పంట నష్టపోయాము. పరిహారానికి ఎంపిక చేసిన మా ఖాతాలలో ఇంతవరకు నగదు జమ చేయలేదు. అప్పులు తెచ్చి పంటలను సాగు చేసుకుంటే పరిహారం అందక వడ్డీలు పెరిగిపోతున్నాయి. ఇకనైనా ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరుచున్నాము.

# సతర్కతా జాగురుకతా నమః 2025( విజిలెన్స్ అవేర్ నెస్ వీక్) కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరయిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి






**తిరుపతి/ పెన్ పవర్ / నవంబర్ 02:**

రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతిలో "సతర్కతా జాగరుకతా (విజిలెన్స్ అవేర్ నెస్ వీక్) నమః%--% 2025" కార్యక్రమం వారం రోజులపాటు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరయిన తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి జీవితంలో నిజాయితీ,నిబద్ధత,పారదర్శకత ఉండాలని,యువతలో డిజిటల్ చైతన్యం రావాలని,ఆలోచనా సామర్థం పెంపొందించుకోవాలని తెలిపారు."జ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకొచ్చిన ఈ-గవర్నెన్స్ వంటి సంస్కరణలు పారదర్శక పాలనకు దారితీశాయని, నారా లోకేష్ గారు యువత కోసం డిజిటల్ రంగంలో నూతన సంస్కరణలు తీసుకొస్తున్నారు అని తెలిపారు.జ విశ్వవిద్యాలయం అధ్యాపకులు మాట్లాడుతూ తుడా చైర్మన్ గా డాలర్స్ దివాకర్ రెడ్డి గారు అయినప్పటి నుండి తుడా పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ, అందులో భాగంగా "ఆపరేషన్ స్వర్ణ" కార్యక్రమం ద్వారా స్వర్ణముఖి నదికి పూర్వ వైభవం తీసుకోవడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు అని, ఈ కార్యక్రమం ఒక్క తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారికే సాధ్యం అవుతుంది అని అభిప్రాయం వ్యక్తం చేశారు.జ విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ 2025 కార్యక్రమంలో వివిధ రంగాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించారు, తర్వాత తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని సంస్కృత విశ్వవిద్యాలయం అధ్యాపకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విశ్వవిద్యాలయ అధికారులను,విద్యార్థులను ఆయన అభినందించారు.

## మహిళా కార్మికురాలికి సన్మానం



**గూడూరు, పెన్ పవర్, నవంబర్,2**

గూడూరు మున్సిపాలిటీలో ఐదవ సచివాలయం పరిధిలో పారిశుద్ధ్య ఔట్ సోర్సింగ్ మహిళా కార్మికురాలిగా పనిచేసిన మందా రామమ్మ పదవీ విరమణ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యు) ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. స్థానిక సి.ఐ.టి.యు కార్యాలయంలో భూలోక మురళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథులుగా జిల్లా నాయకులు దారా కోటేశ్వరరావు, వడ్డిపల్లి చెంగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోటి కార్మికులు రామమ్మకు శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో బి.వి.రమణయ్య, యన్.వెంకటరమణ, ఏ.శాంతి వర్ధన్, పి.పి.పెంచల ప్రసాద్, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం





**గూడూరు, పెన్ పవర్,నవంబర్,2**

గూడూరు రెండవ పట్టణం అడవి కాలనీలో గాడ్స్ లవ్ వెల్ఫేర్ ట్రస్ట్ అనాధాశ్రమంలో వంటల కాసా రామ్మూర్తి రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు కుమారుడు సురేంద్ర, కోడలు విజయమ్మ సహకారం తో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ఉపాధ్యక్షులు అత్తి మంజూరి గోపాల్, దాత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ దేవుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంటర్నేషనల్ సండే స్కూల్ దినోత్సవం




**గూడూరు,పెన్ పవర్,నవంబర్,2:**

వాకాడు సెయింట్ జేమ్స్ లూథరన్ చర్చ్ ప్రాంగణంలో ఇంటర్నేషనల్ సండే స్కూల్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాస్టర్ ప్రశాంత్ బాబు, డా. డేనియల్ చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగింది. సండే స్కూల్ విద్యార్థులు భక్తిగీతాలు, నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు స్వరూపరాణి, ప్రసన్న, దీనలక్ష్మి, ఇందిరా ప్రసన్నకు సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఉమెన్ మహాసమాజం అధ్యక్షురాలు శ్యామల విద్యార్థులకు శు భాకాంక్షలు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చర్చ్ కమిటీ సభ్యులు, యూత్, ఉమెన్ సమాజ్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోలా శంకరుని దర్శించుకున్న రాజస్థాన్ స్టేట్ మినిస్టర్

**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 2 :**

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని రాజస్థాన్ స్టేట్ మినిస్టర్ కృష్ణ కుమార్ కేకే విష్ణోయ్ శుక్రవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల ప్రత్యేక దర్శన ఏర్పాట్లు కల్పించారు. దర్శనానంతరం శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధి వద్ద వేద పండితులచే ఆశీర్వచనం ఇప్పించి, స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.



# ఉదారత చాటిన కోటేశ్వర బాబు

## శికారీలకు దుప్పట్లు పంపిణీ






**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,నవంబర్ 2 :**

అసలే వర్షాకాలం.. అందులోనూ చలి తీవ్రత అధికంగా ఉంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ఎపీడబ్ల్యుజె రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ కోటేశ్వరబాబు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. శ్రీకాళహస్తి మండలం ఎంపేడు పంచాయతీ పరిధిలోని ఈశ్వరయ్య కాలనీలో షికారులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే ఈ కాలనీలోని పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లను అందించారు. ఈ సందర్భంగా కోటేశ్వర బాబు మాట్లాడుతూ తనకున్న దాంట్లో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. అన్ని సమస్యలను అనుభవించిన నాకు పేదల కష్టాలు తెలుసునని చెప్పారు. అందుకే పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కేధారి రాధాకృష్ణకు మాతృవియోగం..




**శ్రీకాళహస్తి ,పెన్ పవర్, నవంబర్ 2 :**

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కేథారి రాధాకృష్ణ మాతృమూర్తి శతాధిక వృద్ధురాలు కేతారి నరసమ్మ(103) పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు కందారపు మురళి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి.నాగరాజు సిపిఐ పార్టీ, శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురువయ్య నరసమ్మకు నివాళులు అర్పించి రాధాకృష్ణ కు మనో ధైర్యాన్ని ఉండాలని భరోసా ఇచ్చారు.

# విద్యుత్ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం



**గూడూరు, పెన్ పవర్, నవంబర్,2**

పట్టణ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న సెంట్రల్ లైటింగ్ (విద్యుత్) పనులను శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదివారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. వివేకానంద రోడ్ ప్రాంతం వద్ద వాటర్ ట్యాంక్ సమీపంలో జరుగుతున్న లైటింగ్ ఏర్పాటును పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం




**గూడూరు, పెన్ పవర్,నవంబర్,2**

గూడూరు మండలం మితాత్మకూరు గ్రామంలో వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, జడ్పిటిసి యామిని, పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మహేంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మెట్ట రాధాకృష్ణారెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు యల్ల శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం ప్రజా వ్యతిరేక నిర్ణయమని, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో 17 కొత్త మెడికల్ కాలేజీలు రాష్ట్రానికి వచ్చిన విషయం గుర్తు చేశారు. ప్రజా ఆరోగ్యంపై దృష్టి పెట్టకుండా 4800 కోట్ల రూపాయల వ్యయాన్ని కూడా ప్రభుత్వం మానేసిందని మండిపడ్డారు. కార్యక్రమంలో మండల, జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెడ్ సంస్థ వితరణ




**గూడూరు, పెన్ పవర్,నవంబర్,2:**

గూడూరు పట్టణంలో ఆదివారం పలుచోట్ల రిహాబిలిటేషన్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ డిజేబుల్ (రెడ్ సంస్థ) ఆధ్వర్యంలో కార్తీక్ మాసం పురస్కరించుకొని 30 మంది పేద దివ్యాంగులకు, వృద్ధులకు దుప్పట్ల అందజేయడమైనది. కోబాకు గణేష్ కుమార్ కుటుంబ సభ్యుల దాతృత్వంలో ఈ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో రెడ్ సంస్థ ప్రతినిధి మెదూరు శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రమ్ వైసీపీ టు టీడీపీ.. కోవూరు సమ్ థింగ్ స్పెషల్!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ పాలిటిక్స్ లో కోవూరు నియోజకవర్గంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తనదైన రాజకీయంతో దూసుకుపోతున్నారని టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రతిపక్షం వైసీపీ ఇప్పట్లో కోలుకోలేని పరిస్థితి కనిపిస్తోందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. వైసీపీ స్వయంకృతంతోపాటు ఎమ్మెల్యే వేమిరెడ్డి వ్యవహారశైలి కోవూరు రాజకీయాలను ఆసక్తికరంగా మార్చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇటీవల కాలంలో అధికార టీడీపీలో చాలా నియోజకవర్గాల్లో గ్రూపు తగాదాలు పెరిగిపోతున్నాయి. సాక్ష్యాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ గ్రూప్ వార్ పై సీరియస్ అవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కోవూరు రాజకీయం కాస్త స్పెషల్ గా ఉందని విశ్లేషిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, కూటమిలో ప్రధాన పార్టీ టీడీపీ చాలా నియోజకవర్గాల్లో అంతర్గత సమస్యలను ఎదుర్కొంటోంది. దీనికి రకరకాల కారణాలు ఉన్నాయని అంటున్నారు. అందులో ప్రధానంగా మిత్రపక్షాలతో సర్దుబాటు ఒక సమస్య అయితే, ఎన్నికల ముందు వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చి ఎమ్మెల్యేలైన నేతల ఒంటెద్దు పోకడలు మరిన్ని ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి. కొత్తగా పార్టీలోకి వచ్చిన నేతలు అప్పటివరకు పార్టీలో ఉన్నవారిని తొక్కేసే విధంగా నడుచుకోవడం పలు చోట్ల వివాదాలకు కారణం అవుతోంది. ఇందుకు నెల్లూరు జిల్లాలోనే ఉన్న కావలి నియోజకవర్గాన్ని ఒక ఉదాహరణగా చూపుతున్నారు. కానీ, అదే జిల్లాలో ఉన్న కోవూరు నియోజకవర్గంలో ఇందుకు పూర్తి విరుద్ధమైన పరిస్థితులు టీడీపీ అధిష్టానానికి ఒక ఓదార్పుగా చెబుతున్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కూడా వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చి ఎమ్మెల్యే అయ్యారు. కొత్తగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఈ మహిళా నాయకురాలు 'అమ్మ'లా అందరికీ దగ్గర అవుతున్నారని అంటున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతోపాటు తన సొంత డబ్బుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ అందుబాటులో ఉంటున్నారు. దీంతో ప్రతిపక్షం కూడా చెల్లాచెదురైపోతోందని అంటున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలతో పరిస్థితి పూర్తిగా మారిపోయిందంటున్నారు. సొంత డబ్బుతో సేవ కార్యక్రమాలు చేస్తూ, అందరినీ దగ్గర చేసుకుంటున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వ్యక్తిగత విమర్శలను ఎవరూ హర్షించడం లేదని, అప్పటి నుంచి నల్లపురెడ్డితో కలిసి తిరిగేందుకు వైసీపీ నేతలు కూడా వెనక్కి తగ్గుతున్నారని ఇటీవల ప్రచారం జరుగుతోంది. సీనియర్ నేత అయిన నల్లపురెడ్డి సహనం కోల్పోయి ప్రవర్తించడం, ఆ తర్వాత పొరపాటును సరిదిద్దుకునే ప్రయత్నం చేయకపోవడం వల్ల కోవూరులో టీడీపీ మరింత బలపడిన సంకేతాలు కనిపిస్తున్నాయని అంటున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి హవా స్పష్టంగా కనిపిస్తోందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీలో అందరినీ కలుపుకుని పోతున్న ప్రశాంతిరెడ్డి.. ప్రతిపక్షంలో మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డిని ఒంటరిని చేసేలా వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారని చెబుతున్నారు. కోవూరు నియోజకవర్గం ఒకప్పుడు నల్లపురెడ్డి కుటుంబం కంచుకోట. 1983లో ఈ నియోజకవర్గం నుంచి నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక అవడంతోపాటు మంత్రిగానూ సేవలు అందించారు. ఆయన తదనంతరం కుమారుడు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యారు. ఈయన కూడా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 1983 నుంచి ఇప్పటి వరకు ఈ నియోజకవర్గంలో 11 సార్లు ఎన్నికలు జరిగితే 8 సార్లు నల్లపురెడ్డి కుటుంబం గెలిచింది. రెండు సార్లు పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఎమ్మెల్యే అయ్యారు. ఇక గత ఎన్నికల్లో ప్రశాంతిరెడ్డి గెలిచారు. అప్పటినుంచి ప్రత్యేక పంథాలో ఆమె దూసుకుపోతుండటం కోవూరు రాజకీయాన్ని ఆసక్తికరంగా మార్చేస్తోందని అంటున్నారు. వైసీపీకి, నల్లపురెడ్డి కుటుంబానికి ఒకేసారి చెక్ చెప్పేలా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పావులు కదపుతుండగా, ఆమెను ఎదుర్కొనేందుకు ప్రత్యర్థులు ఎలాంటి వ్యూహాన్ని ఎంచుకుంటారనేది చూడాల్సివుందని అంటున్నారు.

# భారత నౌకాదళం మరో కీలక అడుగు



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత నౌకాదళం మరో కీలక అడుగు వేయడానికి సిద్ధమవుతోంది. దేశం మూడో స్వదేశీ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్‌ను నిర్మించే యోచనలో ఉందని రక్షణ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వ TPCR 2025 (టెక్నాలజీ పర్స్పెక్టివ్ అండ్ కేపబిలిటీ రోడ్‌మ్యాప్) లో భాగంగా ప్రస్తావించిన ఈ ప్రాజెక్ట్‌ను "ఐఎన్ఎస్ విశాల్"గా పిలవనున్నారు.

**న్యూక్లియర్ శక్తితో నడిచే తొలి భారతీయ క్యారియర్**

ప్రస్తుతం సేవలందిస్తున్న ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్‌లతో పోలిస్తే, కొత్తగా ప్రతిపాదించిన ఐఎన్ఎస్ విశాల్ ప్రత్యేకత ఏమిటంటే ఇది న్యూక్లియర్ శక్తితో నడిచే మొదటి భారతీయ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ అవుతుంది. దీని వలన నౌక దీర్ఘకాలం ఇంధన అవసరం లేకుండానే సముద్రంలో సుదీర్ఘ మిషన్‌లను నిర్వహించగలదు.

**అధునాతన EMALS టెక్నాలజీ**

ఐఎన్ఎస్ విశాల్‌లో EMALS (Electromagnetic Aircraft Launch System) వ్యవస్థను ప్రవేశపెట్టే యోచనలో ఉంది. ఈ ఆధునిక సాంకేతికతతో భారీ యుద్ధవిమానాలు, డ్రోన్లు (UAVs) ను కూడా సులభంగా లాంచ్ చేయవచ్చు. ప్రస్తుతం ఉన్న '»ski-jump విధానంతో పోలిస్తే ఇది వేగం, సామర్థ్య పరంగా విప్లవాత్మక మార్పును తెస్తుంది.

**'ఆత్మనిర్భర్ భారత్' దిశగా మరో ముందడుగు**

ఈ ప్రాజెక్ట్ ద్వారా దేశం 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి మరింత చేరువ అవుతోంది. ఈ నౌక నిర్మాణంలో కోచిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ( ఇతర దేశీయ రక్షణ సంస్థలు కీలక పాత్ర పోషించనున్నాయి. ఆధునిక నౌకా నిర్మాణ సాంకేతికతలతో భారతదేశం ప్రపంచంలో అత్యాధునిక నౌకా శక్తిగా ఎదగడం లక్ష్యంగా పెట్టుకుంది.

**మహాసముద్ర భద్రతలో వ్యూహాత్మక ప్రాధాన్యం**

భారత మహాసముద్ర ప్రాంతంలో పెరుగుతున్న సవాళ్ల దృష్ట్యా, ఐఎన్ఎస్ విశాల్ నౌకాదళానికి మరింత శక్తిని అందిస్తుంది. ఇది చైనా నౌకాదళం పెరుగుతున్న ప్రభావాన్ని ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతుందని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ రూపకల్పన, సాధ్యతా దశలో ఉంది. త్వరలోనే ప్రభుత్వ ఆమోదం, నిధుల కేటాయింపు జరిగే అవకాశముంది. ఒకసారి నిర్మాణం పూర్తయితే, ఐఎన్ఎస్ విశాల్ భారత్ స్వదేశీ సాంకేతికతకు, సముద్ర శక్తి సామర్థ్యానికి ప్రతీకగా నిలుస్తుంది.
భారత మూడో ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ కేవలం ఓ యుద్ధనౌక కాదు, అది దేశం యొక్క సముద్రశక్తి వైపు దృఢసంకల్పానికి ప్రతీక. న్యూక్లియర్ శక్తి, ఆధునిక టెక్నాలజీ, స్వదేశీ ఇంజనీరింగ్ కలయికతో ఐఎన్ఎస్ విశాల్ భారత్ నౌకాదళ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని రాయబోతోంది.

# ఆంధ్రప్రదేశ్ లో క్రికెట్ ఫీవర్ ఏ రేంజ్ లో ఉందంటే... పిక్స్ వైరల్!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశంలో క్రికెట్ అనేది ఒక రిలీజియన్ అని అంటారు. ఈ దేశంలో క్రికెట్ ఒక క్రీడ మాత్రమే కాదు. అదొక ఎమోషన్, అదొక సెంటిమెంట్, అదొక బలం. ఇక ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ అంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. దానికి రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యేలు సపోర్ట్ చేస్తూ బిగ్ స్క్రీన్లు అరేంజ్ చేస్తే.. ఇక ఆ సందడి ఏ రేంజ్ లో ఉంటుందో ఇప్పుడు ఏపీలో కనిపిస్తుంది. అవును... భారతదేశంలో క్రికెట్ క్రేజ్ అంతా ఇంతా కాదనే సంగతి తెలిసిందే. ముఖ్యమైన క్రికెట్ మ్యాచ్ ఉంటే వయసుతో సంబంధం లేకుండా చిన్నాపెద్దా అంతా టీవీల ముందు అతుక్కుపోతారు. ఈ క్రమంలో ఇటీవల సెమీ ఫైనల్ లో ఆసిస్ పై రికార్డ్ స్థాయి విక్టరీ నమోదు చేసిన మహిళల క్రికెట్ టీం.. ఫైనల్ పై అంచనాలను అమాంతం పెంచేసింది. ఈ క్రమంలో తాజాగా దక్షిణాఫ్రికాతో ఫైనల్ లో తలపడుతుంది. టాస్ గెలిసిన టీమిండియా బ్యాటింగ్ మొదలుపెట్టింది. దేశమంతా టీవీల ముందు అతుక్కుపోయింది! అయితే ఏపీలో మాత్రం మరింత ఎక్కువ సందడి నెలకొంది. ఇందులో భాగంగా... మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ కోసం అధికారపార్టీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు బిగ్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. టెంట్ లు వేసి, కుర్చీలు ఏర్పాటు చేసి మరీ బిగ్ స్క్రీన్లు అరేంజ్ చేయడంతో ఆ ప్రాంతాల్లో అభిమానుల కేరింతలు మార్మోగుతున్నాయి. ప్రధానంగా పెద్ద ఎత్తున మహిళలు ఈ ఫైనల్ మ్యాచ్ చూడటం కోసం బిగ్ స్క్రీన్ల ముందు కూర్చున్నారు. ఇదే క్రమంలో ప్రభుత్వ పాఠశాలలోనూ ఏర్పాట్లు చేశారు. దీంతో.. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ను అందరితో కలిసి చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. దీంతో... ఇలాంటి కార్యక్రమాలు ప్రజలను కలుపుతూ, క్రీడలకు ప్రోత్సాహం ఇస్తున్న మంచి ముందడుగు అనే కామెంట్లు వినిపిస్తున్నాయి. మరోవైపు వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లో భారత్ విజయం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏకస్వరంతో ప్రార్థనలు చేస్తున్నారు. సెమీ ఫైనల్ లో ఆసిస్ పై సాధించిన స్థాయిలో సూపర్ విక్టరీ సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. ఇలా భారత్ – సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ను అంతా కలిసి ఒకేచోట కూర్చుని చూసేలా రాష్ట్రంలోని దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ కూటమి పార్టీ నేతలు బిగ్ స్క్రీన్లు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ తరహా నిర్ణయంపై ప్రశంసలు కురుస్తున్నాయి. ఎవరింట్లో వాళ్లు కూర్చుని చూడటంతో పోలిస్తే ఇది రెట్టింపు ఉత్సాహాన్ని ఇస్తుందని అంటున్నారు.

# ట్రంప్ ప్రకటనతో సంచలనం: తజికిస్తాన్‌లోని కీలక ఎయిర్‌బేస్‌ను కోల్పోయిన భారత్




**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఆకస్మిక వ్యాఖ్యలు భారతదేశ వ్యూహాత్మక వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఆయన "ఆసియా సైనిక స్థావరాలపై" చేసిన ప్రకటన, భారత్ తజికిస్తాన్‌లో కోల్పోయిన 'అయ్నా ఎయిర్‌బేస్' వ్యవహారాన్ని మరోసారి అంతర్జాతీయ దృష్టికి తెచ్చింది. ఇది కేవలం ఒక సైనిక స్థావరం కోల్పోవడం మాత్రమే కాదు.. మధ్య ఆసియాలో భారత్ తన వ్యూహాత్మక ఉనికిని కోల్పోవడంగా విశ్లేషిస్తున్నారు.

**తజికిస్తాన్‌లో భారత్ ఉనికి: ముగింపు కథ**

భారత్ 2002లో తజికిస్తాన్ రాజధాని దుషాంబే సమీపంలోని అయ్నా ఎయిర్‌బేస్‌ను ఆధునీకరించింది. ఈ ఎయిర్‌బేస్ నుంచి భారత్ కీలకమైన గూఢచార, వ్యూహాత్మక కార్యకలాపాలను నిర్వహించేది. ఇది భారత సైన్యానికి ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ సరిహద్దులపై నిఘా పెట్టేందుకు, తద్వారా పశ్చిమ సరిహద్దుల్లో భద్రతను పర్యవేక్షించేందుకు అత్యంత కీలకమైన స్థావరం. 2022లో భారత్%–%తజికిస్తాన్ ఒప్పందం గడువు ముగియడంతో, ఈ స్థావరాన్ని స్థానిక ప్రభుత్వానికి తిరిగి అప్పగించవలసి వచ్చింది. భారత్ ప్రభుత్వం దీనిని "సహజ ముగింపు"గా పేర్కొన్నప్పటికీ, అంతర్జాతీయ విశ్లేషకుల అభిప్రాయం భిన్నంగా ఉంది.
రష్యా – చైనా నుండి వచ్చిన బలమైన భౌగోళిక రాజకీయ ఒత్తిళ్ల కారణంగానే భారత్ ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని అంతర్జాతీయ వర్గాలు బలంగా నమ్ముతున్నాయి. ఈ ప్రాంతంలో తమ ప్రాబల్యం తగ్గకుండా చూసుకోవాలనేది రష్యా, చైనా వ్యూహం.

**ట్రంప్ వ్యాఖ్యలతో మళ్లీ చర్చ**

డొనాల్డ్ ట్రంప్ ఇటీవల అమెరికా విదేశీ సైనిక స్థావరాలపై వ్యాఖ్యానిస్తూ, అమెరికా తన వ్యూహాత్మక స్థావరాలను తిరిగి బలోపేతం చేస్తుందని ప్రకటించారు. ఇదే సమయంలో, భారత్ అయ్నా ఎయిర్‌బేస్ నుంచి తప్పుకున్న వార్తలు వెలుగులోకి రావడం యాదృచ్ఛికం కాదు.
విశ్లేషకుల ప్రకారం.. ట్రంప్ ప్రకటన ప్రత్యక్షంగా అయ్నా ఎయిర్‌బేస్‌ను ఉద్దేశించింది కాకపోయినా, ఈ మొత్తం పరిణామం అమెరికా%–%చైనా%–%రష్యా త్రికోణపు వ్యూహపరమైన ఆధిపత్య పోరాటంలో భారత్ మధ్యలో చిక్కుకుపోయినట్లుగా స్పష్టం చేస్తోంది. ఒక ప్రాంతంలో ఒక దేశం స్థావరాన్ని కోల్పోవడం అంటే, అక్కడ మరొక ప్రపంచ శక్తికి స్థానం బలోపేతం అవుతున్నట్లుగా భావించాలి.

**భారత్‌పై వ్యూహాత్మక ప్రభావం**

అయ్నా ఎయిర్‌బేస్‌ను కోల్పోవడం వల్ల భారత్‌కు ఏర్పడే వ్యూహాత్మక లోటు చిన్నది కాదు. తజికిస్తాన్ బేస్ ద్వారా మధ్య ఆసియాలో భారత్ పరోక్షంగా తన ఉనికిని చాటగలిగేది. ఇప్పుడు ఆ అవకాశం శాశ్వతంగా లేకుండా పోయింది, ఇది ప్రాంతీయ శక్తిగా భారత్ ప్రాధాన్యతపై ప్రభావం చూపుతుంది.

**రష్యా – చైనా బలోపేతం**

భారత్ వెనక్కి తగ్గడంతో, ఆ ప్రాంతంలో భద్రతా వ్యవహారాలపై రష్యా , చైనా ప్రభావం మరింత బలోపేతం అవుతుంది. చైనా ఇప్పటికే బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ ద్వారా మధ్య ఆసియాలో ఆర్థికంగా విస్తరిస్తోంది. భవిష్యత్తులో సెంట్రల్ ఏషియన్ దేశాలతో భారత్ దౌత్య, రక్షణ సంబంధాలను బలోపేతం చేసుకోవడం మరింత కష్టమవుతుంది.

**భవిష్యత్తు దిశ**

వ్యూహాత్మక లోటు ఏర్పడినప్పటికీ, భారత్ ఇకపై తన భవిష్యత్తు రక్షణ, విదేశాంగ దిశను మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. భారత్ ఇప్పుడు మధ్య ఆసియా దేశాలతో ఆర్థిక , దౌత్య సంబంధాలు బలోపేతం చేయడంపై దృష్టి సారించే అవకాశం ఉంది. పశ్చిమ ఆసియాలో తన సైనిక, గూఢచార ఉనికిని బలోపేతం చేయడం ద్వారా వ్యూహాత్మక సమతుల్యత సాధించే ప్రయత్నం చేయవచ్చు.
"భారత్ తజికిస్తాన్ ఎయిర్‌బేస్‌ను కోల్పోయింది" అనేది కేవలం ఒక సైనిక స్థావరం కోల్పోవడం కాదు. ఇది భౌగోళిక రాజకీయాల్లో మారిన శక్తి సమతుల్యతకు నిదర్శనం. ట్రంప్ చేసిన ప్రకటన ఈ ఘటనకు కొత్త అంతర్జాతీయ రాజకీయ రంగు పూసింది. ఈ కీలకమైన వ్యూహాత్మక లోటును భారత్ తన భవిష్యత్తు దౌత్య, రక్షణ వ్యూహాలలో ఎలా భర్తీ చేస్తుందో చూడాలి.

# ఆ దుర్ఘటన వెనుక.. ఉచిత బస్సు రద్దీ కూడా?



**హైదరాబాద్ పెన్ పవర్:** కార్తీక ఏకాదశి సందర్భంగా శనివారం శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో చోటుచేసుకున్న తొక్కిసలాటకు దారితీసిన కారణాలు విస్తు గొలుపుతున్నాయి. ముఖ్యంగా ఆలయ నిర్వహణలో వైఫల్యమే తొక్కిసలాటకు దారితీసిందని చెబుతున్నప్పటికీ, ఊహించని స్థాయిలో భక్తులు రావడానికి ఉచిత బస్సు కూడా ఓ కారణంగా విశ్లేషిస్తున్నారు. సాధారణంగా ఈ ఆలయానికి రోజుకు రెండు నుంచి మూడు వేల మంది భక్తులు మాత్రమే వస్తారని, కానీ శనివారం ఒకేసారి 25 వేల మంది భక్తులు తరలిరావడానికి ఫ్రీ బస్సు ప్రధాన పాత్ర పోషించిందనే చర్చ జరుగుతోంది.
శనివారం కాశీబుగ్గ ఆలయంలో యథావిధిగా పూజలు జరుగగా, ఉదయం 9 గంటల వరకు పెద్దగా రద్దీ లేదని స్థానికులు చెబుతున్నారు. కానీ అనూహ్యంగా ఉదయం 9 నుంచి 10 గంటల మధ్యలో భక్తుల సంఖ్య అమాంతం పెరిగిపోయింది. పలాస–కాశీబుగ్గ జంట పట్టణాలు చుట్టూ గ్రామీణ ప్రాంతాలే ఎక్కువ. దీంతో ఉదయం 7 గంటల తర్వాత బస్సు సర్వీసులు అందుబాటులోకి వచ్చిన తర్వాత కాశీబుగ్గ చేరుకోడానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు వచ్చారని, అందరూ 9–10 గంటల మధ్యలో రావడంతో ఒకేసారి రద్దీ పెరిగిపోయిందని స్థానికులు వివరిస్తున్నారు.
శ్రీకాకుళం జిల్లా కేంద్రానికి కాశీబుగ్గకు మధ్య దాదాపు 80 కిలోమీటర్ల దూరం ఉంటుంది. జాతీయ రహదారికి అనుకుని ఉన్న
ఈ చిన్న పట్టణానికి చుట్టుపక్కల సుమారు 10 మండలాలు ఉన్నాయి. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లోని కొన్ని మండలాలకు పలాస కేంద్రంగా ఉంటుంది. ఇక్కడ నుంచి సుమారు పది మండలాలకు బస్సు సర్వీసులు విరివిగా ఉన్నాయి. దీంతో ఉచిత బస్సు పథకం అమలులోకి వచ్చిన తర్వాత మహిళలు గుడులు, గోపురాలకు దర్శనం కోసం రావడం ఎక్కువైందని అంటున్నారు.
శనివారం కూడా కాశీబుగ్గ ఆలయానికి ఇదే మాదిరిగా వేల మంది మహిళా భక్తులు తరలివచ్చారు. ఆలయానికి వచ్చిన వారిలో మెజార్టీ సంఖ్యలో మహిళలే కనిపించారు. అందుకే ప్రాణాలు కోల్పోయిన వారిలో అందరూ మహిళలే ఉన్నారని అంటున్నారు. కొత్తగా కట్టిన ఆలయం కావడం, బస్సు సర్వీసులు అందుబాటులో ఉండటం వల్ల భక్తులు భారీగా తరలివచ్చారని అంటున్నారు. ఆలయంలో అద్భుతమైన శిల్పకలతోపాటు వెంకటేశ్వర స్వామి, శివుడు, దశావతరాలు ఇలా పలు దేవతామూర్తులను ప్రతిష్ఠించడం వల్ల కూడా భక్తులు భారీగా తరలిరావడానికి ఓ కారణంగా చెబుతున్నారు.

# సౌతాఫ్రికాదే టాస్.. వరల్డ్ కప్ ఫైనల్లో ఇండియా ఫస్ట్ బ్యాటింగ్





**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల వరల్డ్ కప్ లో ఇండియా, సౌతాఫ్రికా జట్ల మధ్య ఆదివారం (నవంబర్ 2) ఫైనల్ ప్రారంభమైంది. ముంబైలోని డాక్టర్ డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో సౌతాఫ్రికా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్ లో ఇండియా, సౌతాఫ్రికా ఎలాంటి మార్పులు చేయలేదు. సెమీస్ లో ఆడిన ప్లేయింగ్ 11 తో ఇరు జట్లు ఫైనల్ ఆడబోతున్నాయి. వర్షం కారణంగా 2:30 నిమిషాలకు పడాల్సిన టాస్ 4:30కు వేశారు. మ్యాచ్ సాయంత్రం 5 గంటలకు జరుగుతుంది. ఓవర్లను కుదించలేదు. 50 ఓవర్ల మ్యాచ్ జరగనుంది. దశాబ్దాలుగా ఊరిస్తున్న ఐసీసీ ట్రోఫీని గెలిచేందుకు.. తమ కలను సాకారం చేసుకునేందుకు ఇండియా విమెన్స్ క్రికెట్ టీమ్ సిద్ధమైంది. 2005, 2017, 2020 (టీ20 కప్)లో ఫైనల్ గడపదాకా వచ్చి.. చివరి మెట్టుపై బోల్తా పడ్డారు. ప్రతిసారీ అభిమానుల గుండె నిరాశతో మూగబోయింది. దశాబ్దాలుగా ఊరిస్తున్న ఐసీసీ ట్రోఫీ ఇప్పుడు ఒక్క అడుగు
దూరంలో ఉంది. అత్యంత బలమైన ఆస్ట్రేలియాను సెమీఫైనల్లోనే రఫ్పాడించిన హర్మన్‌ప్రీత్ కౌర్ సైన్యం.. క్రికెట్ ప్రపంచం మొత్తం ఎదురుచూస్తున్న మెగా ఫైనల్‌కు సిద్ధమైంది.

**భారత మహిళలు (ప్లేయింగ్ XI):**
షఫాలీ వర్మ, స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), దీప్తి శర్మ, రిచా ఘోష్ (వికెట్ కీపర్), అమంజోత్ కౌర్, రాధా యాదవ్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, రేణుకా సింగ్ ఠాకూర్

**దక్షిణాఫ్రికా మహిళలు (ప్లేయింగ్ XI):**
లారా వోల్వార్ట్(కెప్టెన్), తజ్మిన్ బ్రిట్స్, అన్నేకే బాష్, సునే లూస్, మారిజానే కాప్, సినాలో జాఫ్తా (వికెట్ కీపర్), అన్నరీ డెర్క్‌సెన్, క్లో ట్రయాన్, నాడిన్ డి క్లెర్క్, అయాబొంగా ఖాకా, నాన్‌కులులేకో మ్లాబా

# మూడో టీ20లో భారత్ ఘన విజయం.. ఆసీస్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపు!

**187 పరుగుల భారీ లక్ష్యాన్ని 18.3 ఓవర్లలోనే ఛేదించిన భారత్**
**23 బంతుల్లో 49 పరుగులు చేసిన వాషింగ్టన్ సుందర్**
**5 వికెట్ల తేడాతో గెలిచి సత్తా చాటిన టీమిండియా**
**సిరీస్ 1-1తో సమం**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా అద్భుత విజయం సాధించింది. ఆసక్తికరంగా సాగిన ఈ పోరులో భారత్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. 187 పరుగుల భారీ లక్ష్యాన్ని కేవలం 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. వాషింగ్టన్ సుందర్ (23 బంతుల్లో 49 నాటౌట్) చెలరేగగా, జితేష్ శర్మ (13 బంతుల్లో 22 నాటౌట్) అతనికి చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరి మెరుపులతో భారత్ మరో 9 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందుకుంది. హెూబర్ట్‌లోని బెల్లెరివ్ ఓవల్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా, నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. ఆరంభంలో వికెట్లు కోల్పోయి తడబడిన ఆసీస్‌ను టిమ్ డేవిడ్ (38 బంతుల్లో 74), మార్కస్ స్టోయినిస్ (39 బంతుల్లో 64) ఆదుకున్నారు. వీరిద్దరూ అద్భుతమైన హాఫ్ సెంచరీలతో జట్టుకు భారీ స్కోరు అందించారు. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్ 3 వికెట్లతో రాణించగా, వరుణ్ చక్రవర్తి రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం 187 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు మంచి ఆరంభం లభించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (25), శుభ్‌మన్ గిల్ (15) వేగంగా ఆడారు. ఆ తర్వాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (24), తిలక్ వర్మ (29), అక్షర్ పటేల్ (17) తమ వంతు సహకారం అందించారు. కీలక సమయంలో వాషింగ్టన్ సుందర్, జితేష్ శర్మ ఆరో వికెట్‌కు అజేయంగా 43 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టును విజయ తీరాలకు చేర్చారు. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్ మూడు వికెట్లు తీసినప్పటికీ, మిగతా బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకోవడంతో ఆ జట్టుకు ఓటమి తప్పలేదు. ఈ విజయంతో ఐదు మ్యాచ్ ల సిరీస్ ను భారత్ 1-1తో సమం చేసింది. ఇరు జట్ల మధ్య నాలుగో వన్డే నవంబరు 6న గోల్డ్ కోస్ట్ లో జరగనుంది.

# గిల్ క్లాసికల్ బౌండరీ.. సంతోషంతో స్టాండ్స్‌లో సారా చప్పట్లు.. నెక్స్ట్ బాల్‌కే ఔట్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్, టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ ప్రేమాయణం మరోసారి వార్తల్లో నిలిచింది. ఇప్పటికే వీరిద్దరి ప్రేమ నిజమో..! అబద్ధమో! తెలియక అభిమానులు తలలు పట్టుకుంటుంటే తాజాగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టీ20లో గిల్ ఆడుతుంటే సారా పట్టలేని సంతోషంతో చప్పట్లు కొడుతున్న వీడియో వైరల్ అవుతోంది. ఎల్లిస్ వేసిన ఆరో ఓవర్ తొలి బంతికి రెండు పరుగులు రాబట్టిన గిల్ రెండో బంతికి లాంగాఫ్ లో ఒక చూడ చక్కని బౌండరీ బాదాడు. గిల్ ఫోర్ కొట్టడడంతో వంటనే కెమెరా సారా టెండూల్కర్ వైపు చూపించారు. సారా సంతోషంతో చప్పట్లు కొడుతూ కనిపించింది. సారా స్టాండ్స్ లో కూర్చొని మ్యాచ్ కు రావడమే ఆశ్చర్యానికి గురి చేస్తే.. గిల్ బ్యాటింగ్ కోసమే వచ్చిందనే వాదనలు కూడా ఉన్నాయి. ఈ ఓవర్ లో ఆ తర్వాత బంతికే గిల్ ఎల్బీడబ్ల్యూ రూపంలో ఔటయ్యాడు. ఎల్లిస్ వేసిన స్లో డెలివరీ యార్కర్ ఆడే క్రమంలో టైమింగ్ మిస్ కావడంతో బంతి ప్యాడ్లకు తగిలింది. ఆసీస్ ఆటగాళ్లు అప్పీల్ చేయడంతో అంపైర్ ఔటిచ్చాడు. ఇండియా రివ్యూ తీసుకున్నా ఫలిత,ం లేకుండా పోయింది. శుభమాన్ ప్రస్తుతం జరుగుతున్న ఆస్ట్రేలియా పర్యటనలో విఫలమవుతున్నాడు. వన్డే సిరీస్ లో ఘోరంగా విఫలం కాగా.. టీ20 ఫార్మాట్ లోనూ బ్యాట్ కు ఇంకా పని చెప్పలేదు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టీ20లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఆదివారం (నవంబర్ 2) హెూబర్ట్ వేదికగా బెల్లెరివ్ ఓవల్ లో జరిగిన హాయ్ స్కోరింగ్ మ్యాచ్ లో టీమిండియా 5 వికెట్ల తేడాతో విజయం సాధించి ఆతిథ్య ఆస్ట్రేలియాకు షాక్ ఇచ్చింది. భారీ ఛేజింగ్ లో వాషింగ్ టన్ సుందర్ (23 బంతుల్లో 49: 3 ఫోర్లు, 4 సిక్సర్లు) అద్భుత క్యామియోతో పాటు మిగిలిన టీమిండియా బ్యాటర్లు తలో చేయి వేసి జట్టుకు విజయాన్ని అందించారు. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేజింగ్ లో ఇండియా 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 188 పరుగులు చేసి గెలిచింది.

# జాక్ పాట్ కొట్టిన రష్మిక.. ఏకంగా డబుల్!



నేషనల్ క్రష్ రష్మిక మందన్న, కన్నడ హీరో దీక్షిత్ శెట్టి కాంబినేషన్లో రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన చిత్రం ది గర్ల్ ఫ్రెండ్. నవంబర్ 7వ తేదీన తెలుగు , హిందీ భాషలలో ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. నవంబర్ 14న తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో విడుదల కాబోతున్న నేపథ్యంలో.. సినిమా ప్రమోషన్స్ లో జోరుగా పాల్గొంటున్నారు చిత్ర బృందం. అయితే ఈసారి ఏకంగా కనీ వినీ ఎరుగని రీతిలో ఈ చిత్ర నిర్మాతలు సినిమా గురించి, సినిమాలో హైలెట్ గా నిలిచిన అంశాల గురించి చెప్పి అందరిని ఆశ్చర్యపరిచారు. మరి వారి మాటల్లోనే ఈ సినిమా హైలెట్స్ ఏంటో ఇప్పుడు చూద్దాం.




**ది గర్ల్ ఫ్రెండ్ నిర్మాత ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ..**

కోవిడ్ 19 సమయంలో థియేటర్లు క్లోజ్ అయ్యాయి. అయితే ఆ తరువాత థియేటర్స్ అన్ని అందుబాటులోకి వచ్చాయి. అప్పుడే స్క్రిప్ట్ డెవలప్ చేసే పనిలో పడ్డాం. ఈ ప్రాజెక్టు తీసుకున్నప్పటి నుంచి థియేటర్ గానే వెళ్లేందుకు ప్లాన్ చేసాము. ప్రొడ్యూసర్ గా.. కమర్షియల్ గా మూవీ ఉండాలని కోరుకుంటాం కదా.. మేము రిస్క్ చేసినా పర్వాలేదు. స్టోరీ బాగుండాలి అనే నమ్మాను. మేము అనుకున్న దానికంటే స్టోరీ మమ్మల్ని మెప్పించింది. విద్యాతో కూడా నాకు మంచి స్నేహబంధం ఏర్పడింది. నిర్మాణ వ్యయంలో పూర్తి నిర్ణయం తీసుకోవడంలో ఎటువంటి ఇబ్బందులు ఏర్పడలేదు. లవ్ స్టోరీస్ ను ఎవరో ఒకరి పాయింట్ ఆఫ్ వ్యూలో చెప్పాలి. అయితే ఈ కథ హీరోయిన్ కోణంలోనే ఉంటుంది. అందుకే స్టార్స్ ని ఇందులో హీరోగా తీసుకోలేదు. పర్ఫామెన్స్ ని మెయిన్ గా తీసుకొని దీక్షిత్ తీసుకున్నాము. దీక్షిత్ చాలా మంచి పెర్ఫార్మర్ ఈ ఏజ్ గ్రూప్ వాళ్ళను కూడా నటించేలా ఆకట్టుకున్నాడు. థియేట్రికల్ గా ఈ సినిమా చాలా బాగా వర్క్ అవుట్ అవుతుందని నమ్ముతున్నాము. అటు దీక్షిత్ ను తీసుకోవడం వల్ల కన్నడ మార్కెట్ కు కూడా ఉపయోగపడుతుందని మేము అనుకోలేదు. ఆయన పాత్రకు ఆయన కరెక్ట్ గా సెట్ అవుతాడనే తీసుకున్నాము. అయితే రష్మిక , దీక్షిత్ కలిసి ఇందులో నటించడం వల్లే మాకు కన్నడలో కూడా అడ్వాంటేజ్ ఏర్పడింది. ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ గతంలో చేసిన ప్రాజెక్టులు కాకుండా ఇప్పుడు కథ చూసి మేము ఆయన సినిమాను నిర్మించాము. రష్మిక ఈ సినిమాకు రెమ్యూనరేషన్ తీసుకోలేదు. కాబట్టి ఆ కృతజ్ఞతతోనే ఆమెకు రెట్టింపు పారితోషకం ఇస్తున్నాం. అను ఇమ్మానుయేల్ కూడా చాలా అద్భుతంగా నటించింది. సినిమా రిలీజ్ అంటే అందరిలో భయం ఉంటుంది. కానీ మాకు ఈ సినిమా పైన పూర్తి నమ్మకం ఉంది. కాబట్టి మేము టెన్షన్ లేకుండా ఉన్నాము. రెండు రోజుల ముందే ప్రీమియర్ ప్లాన్ చేస్తున్నాం.. ఎప్పుడు అనేది త్వరలోనే చెబుతాం అంటూ తెలిపారు. అలాగే గీత ఆర్ట్స్ అరవింద్ గారు మాకు మంచి సపోర్ట్ చేశారు అంటూ చెప్పుకొచ్చారు. ఈ సినిమా రిలీజ్ తర్వాత మరో కొత్త ప్రాజెక్టు కూడా అనౌన్స్ చేస్తామని తెలిపారు.

**విద్య కొప్పినీడి మాట్లాడుతూ..**

ఈ సినిమా కథ విన్నప్పుడే మేము స్టోరీకి బాగా కనెక్ట్ అయ్యాను.. రెగ్యులర్ కమర్షియల్ స్టోరీ కాదు. ప్రతి ఒక్కరు ఈ సినిమా చూశాక మంచి మెసేజ్ తీసుకుంటారు. కమర్షియల్ ఫార్మాట్ స్టోరీ కాకపోయినా రిస్క్ తీసుకోవాలని నేను ధీరజ్ అనుకున్నాము. సెన్సార్ వాళ్ళ దగ్గర నుంచి డైరెక్టర్ కి నేషనల్ అవార్డు దక్కుతుందని ప్రశంసలు కూడా లభించాయి. ఇద్దరం ప్రొడ్యూసర్స్ కాబట్టి ప్రొడక్షన్ కు సంబంధించిన ఏ వర్క్ అయినా షేర్ చేసుకునే చేశాం. ప్రతి డెసిషన్ కలెక్టివ్ గా డిస్కస్ చేసి తీసుకున్నాం. స్టోరీస్ సెలెక్షన్ విషయంలోనూ ఉమ్మడిగానే నిర్ణయాలు తీసుకుంటాం. మా ప్రాజెక్ట్ వెనక అరవింద్ గారి సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది. లవ్ స్టోరీస్ చూడటానికి బాగుంటాయి. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ అంతా చూసి ఎంజాయ్ చేస్తారు. లవ్ స్టోరీస్ లోనే ఏదైనా కొత్తగా ఉండి స్ట్రాంగ్ ఫీల్ ఉంటే అలాంటి సినిమాలు చేయాలని అనుకుంటాం. వుమెన్ సెంట్రిక్ అని కావాలని సెలెక్ట్ చేసుకున్నది కాదు కథ ఆ తరహాలో ఉంటుంది. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా రియల్ ఇన్సిడెంట్స్ తో ఇన్స్ పైర్ అయి రాసినా, మిగతా అంతా స్క్రిప్ట్ చేసుకున్నదే. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా షూటింగ్ ఎక్కువగా ఒక కాలేజ్ లో చేశాం.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com